

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 2, అక్టోబర్ 2026 16 పేజీలు

ఇంకా చెలామణిలోనే
పాత ఆహార భద్రత కార్డులు..!

స్మార్ట్ రేషన్ కార్డులు చేతికి అందేదెప్పుడు?

మల్యాల, ప్రభాతవార్త; ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాగితపు ఫుడ్ సెక్యూరిటీ కార్డు స్థానంలో ఏటీఎం కార్డు సైజు లో లబ్ధిదారుని ఫోటో, రేషన్ షాప్ నెంబరు, క్యూఆర్ కోడ్ వివరాలతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డును ప్రవేశపెట్టి కార్డుల పంపిణీ కార్యక్రమం ఆగస్టు నెలలోనే ప్రారంభించ్చిది, పూర్తిగా డిజిటల్ రూపంలో తయారైన స్మార్ట్ రేషన్ కార్డులు జిల్లా నుండి మండల కేంద్రాలకు కూడా సరఫరా చేసింది,

16లో



వస్త్ర వ్యాపారం నయా దందా
గోల్‌మాల్ గోవిందం

2లో

ఏళ్ల తరబడి ఉన్న డెడ్ మాల్ కు సరికొత్త ఉపాయం
వేళల్లో ఖరీదు చేస్తే... నజరానా పేరిట దోపిడి

ఆఫర్ల పేరిట జనాలకు కుచ్చు టోపీ
దసరా పండుగ ముందు చొప్పదండిలో సరికొత్త మోసం

చొప్పదండి,ప్రభాతవార్త: ఏళ్ల తరబడి పేరుకుపోయి ఉన్న డెడ్ అయిన మాలు అమ్మాలంటే నేడు ప్రజలకు కుచ్చుటోపి పెట్టేందుకు ఆఫర్ల పేరిట గోల్ మాల్ గోవిందం వస్త్ర వ్యాపారం దసరా పండుగ ముందు ప్రజలను మోసం చేసేందుకు చొప్పదండి పట్టణంలో సరికొత్త నజరా నా పేరిట వ్యాపారం కొనసాగించడం చర్చనీయాంశం అయింది. వ్యాపారంలో అనేక జిమ్మిక్కులు చేస్తున్న దారుణంలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన పాత మాల్ ను ప్రజలకు అంటగట్టేందుకు 50 శాతం, 60 శాతం, ఒకటి కొంటే మరొకటి ఉచితం పేరిట పాత మాల్ ను అమ్మడానికి వ్యాపారంలో కొనసాగుతున్న తంతు. సరి కొత్తగా వేల మాలు కొంటె కాయిన్స్, ఇతర ఆఫర్ల పేరిట సరికొత్త వ్యూహా న్ని వస్త్ర వ్యాపారులు ప్రచారం చేస్తుండడంతో దసరా పండుగ ముందు కావడంతో ప్రజలు ఈతాకును కొని తాటాకును ఇవ్వడం అన్న చందంగా వ్యాపారం జిమ్మిక్కులు జరుగుతుండటాన్ని ప్రజలు అర్థం చేసుకోలేక మోసపోతూ ఉండటం గమనార్హం.

లక్ష్యాన్ని మించి..
ఆర్‌జీ-I పరుగు!

2లో

రవాణాలో 144 శాతం.. ఓబీ తొలగింపులో 99 శాతం

జీడీకే-11లో జోరువార్షిక లక్ష్యంపైనే గురి

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి ఆర్‌జీ-I ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాల సాధనపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించింది. సెప్టెంబరు నెలలో బొగ్గు రవాణాలో నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించగా.. ఓవర్‌బర్డెన్ తొలగింపులోనూ దాదాపు లక్ష్యాన్ని చేరుకుంది. కొన్ని గనుల్లో లక్ష్యానికి మించి పనితీరు నమోదవుతుండగా.. మరికొన్ని గనుల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు లేకపోవడంపై అధికారులు సమీక్షిస్తున్నారు. వార్షిక లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఉత్పత్తి, రవాణా, ఓబీ తొలగింపులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.సెప్టెంబరు నెలలో ఆర్‌జీ-I పరిధిలో బొగ్గు రవాణాకు 2.46 లక్షల టన్నుల లక్ష్యాన్ని నిర్దేశిం చారు. దీనికి బదులుగా 3.55 లక్షల టన్నులు రవాణా చేయడంతో 144 శాతం లక్ష్య సాధన నమోదైంది.

వ్యాపారుల నెత్తిన సిలిండర్
గుది"బండ"

కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై రూ.62.50 పెంపు
హోటళ్లు, రెస్టారెంట్లపై పెరగనున్న నిర్వహణ వ్యయం
ధరల భారాన్ని వినియోగదారుడిపై మళ్లించే పరిస్థితి
కరీంనగర్ వ్యాపార వర్గాలపై అదనపు ఆర్థిక భారం
ఎల్‌పీజీకి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాల్సిందే



2లో

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త: పండుగల సీజన్‌లో వ్యాపారులకు మరో ఖర్చు భారం నెత్తిన వచ్చిపడింది. ఇప్పటికే ముడిసరుకులు, కూరగాయలు, పాలు, నూనెలు, కార్మికుల వేతనాలు, విద్యుత్ తదితర వ్యయాలతో సతమతమవుతున్న హోటళ్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ సంస్థలు, స్వీట్ షాపులు, ఇతర ఆహార వ్యాపారాలకు కమర్షియల్ గ్యాస్ ధరల పెంపు మరింత ఒత్తిడిని పెంచుతోంది. 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్‌పై తాజాగా గురువారం రూ.62.50 పెరగడంతో వ్యాపార నిర్వహణ వ్యయంపై నేరుగా ప్రభావం చూపనుంది.

లక్ష్యాన్ని మించి.. ఆర్‌జీ-I పరుగు!

రవాణాలో 144 శాతం.. ఓబీ తొలగింపులో 99 శాతం

జీడీకే-11లో జోరువార్షిక లక్ష్యంపైనే గురి

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి ఆర్‌జీ-1 ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాల సాధనపై యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించింది. సెప్టెంబరు నెలలో బొగ్గు రవాణాలో నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించగా.. ఓవర్‌బర్డెన్ తొలగింపులోనూ దాదాపు లక్ష్యాన్ని చేరుకుంది. కొన్ని గనుల్లో లక్ష్యానికి మించి పనితీరు నమోదవుతుండగా.. మరికొన్ని గనుల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు లేకపోవడంపై అధికారులు సమీక్షిస్తున్నారు. వార్షిక లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఉత్పత్తి, రవాణా, ఓబీ తొలగింపులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.సెప్టెంబరు నెలలో ఆర్‌జీ-1 పరిధిలో బొగ్గు రవాణాకు 2.46 లక్షల టన్నుల లక్ష్యాన్ని నిర్దేశించారు. దీనికి బదులుగా 3.55 లక్షల టన్నులు రవాణా చేయడంతో 144 శాతం లక్ష్య సాధన నమోదైంది. ఓవర్‌బర్డెన్ తొలగింపునకు 15.70 లక్షల ఘనపు మీటర్ల లక్ష్యానికి 15.56 లక్షల ఘనపు మీటర్లు తొలగించారు. దీంతో 99 శాతం పురోగతి నమోదైంది. రవాణా సామర్థ్యాన్ని పెంచడంలో గనుల వారీగా చేపట్టిన చర్యలు ఫలితాన్నిచ్చినట్లు అధికారులు తెలిపారు.

జీడీకే-11లో జోరు....

ఆర్‌జీ-1 పరిధిలోని గనుల పనితీరును పరిశీలిస్తే జీడీకే-11 ఇంక్లైన్ ప్రత్యేకంగా నిలిచింది. ఈ గనికి సెప్టెంబరు నెలలో 19 వేల టన్నుల రవాణా లక్ష్యం ఉండగా.. 29,410 టన్నులు రవాణా చేశారు. దీంతో 155 శాతం సాధించారు. జీడీకే-సీఎం 2, 2ఏ, 5 గనుల్లో 1.90 లక్షల టన్నుల లక్ష్యానికి మూడు లక్షల టన్నులకు పైగా రవాణా చేసి 158 శాతం నమోదైంది.అదే సమయంలో జీడీకే-1,3 ఇంక్లైన్‌లో 17 వేల టన్నుల లక్ష్యానికి 11,210 టన్నులు, జీడీకే-2,2ఏ ఇంక్లైన్‌లో 20 వేల టన్నుల లక్ష్యానికి 14,537 టన్నుల రవాణా నమోదైంది. దీంతో మొత్తం ఏరియా పనితీరులో గనుల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడం, వెనుకబడిన గనుల్లో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడంపై అధికారులు దృష్టి పెట్టాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

లక్ష్యంపైనే దృష్టి...

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడమే ముందున్న ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు సాధించిన ఉత్పత్తిని పరిగణనలోకి తీసుకుని మిగిలి న కాలానికి గనుల వారీగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఉత్పత్తికి అవస రమైన ఓబీ తొలగింపు, బొగ్గు రవాణా, యంత్రాల లభ్యత వంటి అంశాల్లో సమన్వయం పెంచాలని నిర్ణయించారు.ఉత్పత్తి పెంపు పేరుతో భద్రతా ప్రమాణాలను విస్మరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూనే నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా చర్యలు కొనసాగనున్నాయి. వెనుకబడిన విభాగాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి లోపాలను గుర్తించి సరిదిద్దే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

అధికారుల సమీక్ష....

ఆర్‌జీ-1 జీఎం డి. లలిత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఏరియా పనితీరుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జీఎంకు ఎస్ఓ చంద్రశేఖర్, ఏరియా ఇంజినీర్ కాశీ విశ్వేశ్వర్, ఏజీఎం ఐఈడీ ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మిబాయి, డీజీఎం సివిల్ వరప్రసాద్, ఓసీ-5 ప్రాజెక్టు అధికారి రమేష్, ఫారెస్ట్ ఆఫీసర్ కర్ణ, సీనియర్ పీఓ శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.సెప్టెంబరులో రవాణాలో నమోదైన 144 శాతం పురోగతి ఏరియాకు సానుకూల అంశంగా ఉన్నప్పటికీ.. వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే మిగిలిన కాలంలో ఉత్పత్తి వేగాన్ని కొనసాగించాల్సి ఉంది. గనుల వారీగా ఉన్న పనితీరు వ్యత్యాసాలను తగ్గించడం, ఓబీ తొలగింపు-రవాణా సామర్థ్యాన్ని సమన్వయపరచడం కీలకంగా మారనుంది

వ్యాపారుల నెత్తిన సిలిండర్ గుది"బండ"

కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై రూ.62.50 పెంపు

హోటళ్లు, రెస్టారెంట్లపై పెరగనున్న నిర్వహణ వ్యయం

ధరల భారాన్ని వినియోగదారుడిపై మళ్లించే పరిస్థితి

కరీంనగర్ వ్యాపార వర్గాలపై అదనపు ఆర్థిక భారం

ఎల్‌పీజీకి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాల్సిందే

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త: పండుగల సీజన్‌లో వ్యాపారులకు మరో ఖర్చు భారం నెత్తిన వచ్చిపడింది. ఇప్పటికే ముడిసరుకులు, కూరగాయలు, పాలు, నూనెలు, కార్మికుల వేతనాలు, విద్యుత్ తదితర వ్యయాలతో సతమతమవుతున్న హోటళ్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ సంస్థలు, స్వీట్ షాపులు, ఇతర ఆహార వ్యాపారాలకు కమర్షియల్ గ్యాస్ ధరల పెంపు మరింత ఒత్తిడిని పెంచుతోంది. 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్‌పై తాజాగా గురువారం రూ.62.50 పెరగడంతో వ్యాపార నిర్వహణ వ్యయంపై నేరుగా ప్రభావం చూపనుంది.

కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌పై రూ.62.50 పెంపు..

వ్యాపారులు వినియోగించే 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.62.50 పెరగడం వ్యాపార వర్గాలలో ఆందోళన రేకెత్తిస్తోంది. ధర పెరిగినప్పటికీ కమర్షియల్ సిలిండర్ ధర దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉండదు. స్థానిక పన్నులు, రవాణా తదితర అంశాల ఆధారంగా నగరాల వారీగా ధరల్లో తేడా ఉంటుంది. తాజా పెంపు అనంతరం ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.2,837.50కు చేరగా, ముంబైలో రూ.2,764, చెన్నైలో రూ.2,983, పట్నాలో రూ.3,100, హైదరాబాద్‌లో రూ.3,065, విజయవాడలో రూ.2,932.50, విశాఖపట్నంలో రూ.2,827.50గా ఉన్నట్లు వ్యాపార వర్గాల్లో చర్చ జరుగుతోంది. తెలంగాణలో హైదరాబాద్ ధరల ప్రభావం కరీంనగర్ వంటి నగరాల్లోని వాణిజ్య రంగంపైనా ఉంటుంది. అయితే కరీంనగర్‌లో వాస్తవ చిల్లర లేదా డెలివరీ ధర స్థానిక పరిస్థితులు, సరఫరాదారు, పన్నులు, రవాణా ఖర్చుల ఆధారంగా మారవచ్చు.

హోటళ్లు, రెస్టారెంట్లపై పెరగనున్న నిర్వహణ వ్యయం

కమర్షియల్ గ్యాస్‌ను పెద్ద మొత్తంలో వినియోగించే హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, క్యాటరింగ్ సంస్థలకు గ్యాస్ ఖర్చు రోజువారీ నిర్వహణలో కీలకమైన అంశం. ఒక్కో సిలిండర్‌పై రూ.62.50 అదనంగా చెల్లించాల్సి రావడంతో నెలలో ఎక్కువ సిలిండర్లు వినియోగించే సంస్థలపై అదనపు వ్యయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఉదాహరణకు ఒక వ్యాపార సంస్థ నెలకు 20 సిలిండర్లు వినియోగిస్తే, కేవలం ఈ పెంపు కారణంగానే నెలకు రూ.1,250 అదనపు భారం పడుతుంది. 50 సిలిండర్లు వినియోగించే సంస్థకు అది రూ.3,125 అవుతుంది. పెద్ద హోటళ్లు, క్యాటరింగ్ సంస్థలు, వాణిజ్య వంటశాలల్లో వినియోగం మరింత ఎక్కువగా ఉండటంతో మొత్తం ప్రభావం కూడా పెరుగుతుంది. ఒక్కో సిలిండర్‌పై పెరిగిన మొత్తం చిన్నదిగా కనిపించినా, వినియోగించే సిలిండర్ల సంఖ్య పెరిగినప్పుడు మొత్తం నిర్వహణ వ్యయం గణనీయంగా పెరుగుతుంది. ఇదే వ్యాపారులకు అసలు సమస్యగా మారనుంది.

ధరల భారాన్ని వినియోగదారుడిపై మళ్లించే పరిస్థితి

పండుగల సమయంలో హోటళ్లు, స్వీట్ షాపులు, బేకరీలు, క్యాటరింగ్ సంస్థల్లో విక్రయాలు సాధారణ రోజులతో పోలిస్తే పెరిగే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఉత్పత్తి పెంచేందుకు గ్యాస్ వినియోగం కూడా అధికమవుతుంది. అంటే వ్యాపారులు అదనపు గ్యాస్ వ్యయాన్ని పూర్తిగా తమపై భరించాలా? లేక ఆ భారాన్ని ఆహార ధరల్లోకి మళ్లించాలా? అన్నది ఇప్పుడు కీలకంగా మారనుంది. ధరలు పెంచితే వినియోగదారులపై భారం పడుతుంది. పెంచకపోతే వ్యాపారుల లాభాల మార్జిన్ తగ్గుతుంది. ముఖ్యంగా చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చిన్న క్యాటరింగ్ సంస్థలకు ఈ పరిస్థితి మరింత క్లిష్టంగా మారవచ్చు. ఒక ప్లేట్ టిఫిన్ లేదా ఒక భోజనం ధరలో గ్యాస్ ఖర్చు ఒక్కటే నిర్ణయాత్మక అంశం కాకపోయినా, గ్యాస్ ధర పెంపు ఇతర ఇన్‌పుట్ వ్యయాలతో కలిసినప్పుడు తుది ధర పెరుగుతుంది.

డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలో తాజా మార్పు లేకపోవడంతో గృహ వినియోగదారులకు ప్రత్యక్షంగా ఈ పెంపు ప్రభావం ఉండదు. కానీ హోటల్, రెస్టారెంట్, క్యాటరింగ్ వంటి వాణిజ్య సంస్థలు కమర్షియల్ సిలిండర్లను ఉపయోగిస్తాయి. అక్కడ పెరిగిన నిర్వహణ వ్యయం చివరకు టిఫిన్, భోజనం, టీ, స్నాక్స్, బేకరీ ఉత్పత్తులు, క్యాటరింగ్ ఆర్డర్ల ధరల రూపంలో వినియోగదారుడికి చేరే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ఉన్న ఇతర నిర్వహణ వ్యయాలకు సిలిండర్ ధర పెంపు అదనంగా చేరడం, దాని ప్రభావం ఉత్పత్తి వ్యయం, లాభ మార్జిన్, తుది విక్రయ ధరలపై ఎలా పడుతుందన్నదే కీలకం. అందువల్ల ఇది కేవలం సిలిండర్ ధర పెంపుగా కాకుండా, ఆహార సేవల రంగంలో ధరల నిర్మాణాన్ని ప్రభావితం చేసే అంశంగా చూడాల్సి ఉంటుంది.

కరీంనగర్ వ్యాపార వర్గాలపై అదనపు ఆర్థిక భారం

కరీంనగర్‌లో హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఫంక్షన్ హాళ్ల క్యాటరింగ్ విభాగాలు, చిన్న, పెద్ద క్యాటరింగ్ సంస్థలు కమర్షియల్ గ్యాస్‌పై ఆధారపడుతున్నాయి. వీటిలో రోజువారీ వినియోగం ఎక్కువగా ఉన్న సంస్థలకు ధరల పెంపు ప్రభావం త్వరగా కనిపించే అవకాశం ఉంది. ముఖ్యంగా పండుగలు, వివాహాలు, శుభకార్యాల సమయంలో పెద్ద మొత్తంలో వంట చేయాల్సి రావడంతో గ్యాస్ వినియోగం పెరుగుతుంది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర పెంపు వల్ల దేశవ్యాప్తంగా ప్రతి వ్యాపారస్తుడిపై పడే భారం కరీంనగర్ జిల్లాలోని వ్యాపారస్తులపై కూడా పడుతుంది.

ఎల్‌పీజీకి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాల్సిందే..

కమర్షియల్ గ్యాస్ ధరలు పెరిగినప్పుడు కొంతమంది వ్యాపారులు ఇతర ఇంధనాల వినియోగం, వంట విధానాల్లో మార్పులు, బల్క్ కొనుగోళ్లు వంటి మార్గాలను పరిశీలించే అవకాశం ఉంది. వంట వేగం, సౌకర్యం, పరికరాల అనుకూలత వంటి అంశాల కారణంగా హోటల్ రంగంలో ఎల్‌పీజీపై ఆధారపడటం కొనసాగుతోంది.

కానీ ప్రతి వ్యాపార సంస్థకు ఇవి ఆచరణీయమైన ప్రత్యామ్నాయాలు కావు. కమర్షియల్ గ్యాస్ ధరల మార్పును కేవలం సిలిండర్ ధరగా కాకుండా వ్యాపార నిర్వహణ వ్యయంలో ఒక భాగంగా, ఆ తర్వాత వినియోగదారుడి ఖర్చులో ప్రతిబింబించే అంశంగా చూడాల్సిన అవసరం ఉంది. ఎల్‌పీజీకి బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్ లు, సోలార్ ఎనర్జీ, కట్టెల పొయ్యి వంటి వాటి వినియోగం వల్ల ఎనర్జీవ్యాపారస్తులకు ఉత్పత్తి ఖర్చు తగ్గే అవకాశం ఉంది. పండుగల వేళ వ్యాపారం పెరగాల్సిన సమయంలో ఖర్చులు కూడా పెరగడం చిన్న వ్యాపారులకు కొత్త సవాలుగా మారింది. ఇప్పుడు ఈ అదనపు భారాన్ని భరించాల్సింది వ్యాపారులా? వినియోగదారులా? అన్నదే అసలైన ప్రశ్న.

వస్త్ర వ్యాపారం నయా దందా...

గోల్ మాల్ గోవిందం

ఏళ్ల తరబడి ఉన్న డెడ్ మాల్ కు సరికొత్త ఉపాయం

వేళల్లో ఖరీదు చేస్తే... నజరానా పేరిట దోపిడి

ఆఫర్ల పేరిట జనాలకు కుచ్చు టోపీ

దసరా పండుగ ముందు చొప్పదండిలో సరికొత్త మోసం

చొప్పదండి,ప్రభాతవార్త: ఏళ్ల తరబడి పేరుకుపోయి ఉన్న డెడ్ అయిన మాలు అమ్మాలంటే నేడు ప్రజలకు కుచ్చుటోపి పెట్టేందుకు ఆఫర్ల పేరిట గోల్ మాల్ గోవిందం వస్త్ర వ్యాపారం దసరా పండుగ ముందు ప్రజలను మోసం చేసేందుకు చొప్పదండి పట్టణంలో సరికొత్త నజరా నా పేరిట వ్యాపారం కొనసాగించడం చర్చనీయాంశం అయింది. వ్యాపారంలో అనేక జిమ్మిక్కులు చేస్తున్న దారుణంలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన పాత మాల్ ను ప్రజలకు అంటగట్టేందుకు 50 శాతం, 60 శాతం, ఒకటి కొంటే మరొకటి ఉచితం పేరిట పాత మాల్ ను అమ్మడానికి వ్యాపారంలో కొనసాగుతున్న తంతు. సరి కొత్తగా వేల మాలు కొంటె కాయిన్స్, ఇతర ఆఫర్ల పేరిట సరికొత్త వ్యూహాన్ని వస్త్ర వ్యాపారులు ప్రచారం చేస్తుండడంతో దసరా పండుగ ముందు కావడంతో ప్రజలు ఈతాకును కొని తాటాకును ఇవ్వడం అన్న చందంగా వ్యాపారం జిమ్మిక్కులు జరుగుతుండటాన్ని ప్రజలు అర్థం చేసుకోలేక మోసపోతూ ఉండటం గమనార్హం. నయా దందాలో ఇన్ని వేలు కొంటే దానికి కూపన్లు పెట్టి ఈ కూపన్లు ఒకటి రెండు రోజులతో పూర్తి చేయకుండా కొందరు పండుగ పూర్తయ్యే వరకు అంటూ మరో ప్రక్క నెల రెండు నెలల గడువు పెడుతూ ఉండడం ఒక ఎత్తయితే మరికొందరు పాత మాలు అంతా అమ్ముడు పోయేవరకు దందాను కొనసాగిస్తూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ఈ సరికొత్త వస్త్ర వ్యాపారంలో సామాన్య ప్రజలు మోసపోతూ ఉన్నారు. పాత మాలును జిగేలు జిమ్మికులతో షోరూం పేరుతో నిలువు దోపిడీ చేస్తున్న తతంగం సామాన్యుల జేబులను ఖాళీ చేస్తున్నారు. కేవలం ప్రజలు వ్యాపారస్తులు పెట్టే ఆఫర్లను చూస్తున్నారే గాని తీసుకునే వస్త్రాలు కొత్తదా పాతదా అని తేడా తెలియక మోసపోతున్నారు. ఈ జిమ్మిక్కుల వ్యాపారాన్ని గ్రహించిన వారు బయటకు వచ్చి అంతా పాతదే కొత్తది ఏమీ లేదు, ఆద మర్చితే మోసపోవడమే అంటూ చర్చించుకుంటూ ఉండడం కనిపించింది. పాత దానికి కొత్త పూత వలే ఫుట్ పాత్ మీద అమ్మితే తక్కువ రేటు అంటారు దానినే షో రూమ్ లో పెట్టి అమ్మితే ఖరీదైంది అంటారంటూ వినియోగదారులే చర్చించుకుంటూ ఉండడం కనిపించింది. ఇది ఇలా ఉంటే మరొక రకం వ్యాపారాన్ని అట్టహాసంగా ప్రారంభించేందుకు సినీ యాక్టర్ లతో, ప్రముఖ రాజకీయ నాయకులతో వ్యాపారాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజలను ఆకర్షించడం సరికొత్త వ్యూహంగా వ్యాపారంలో జరుగుతున్న వ్యవహారం. ఇలాంటి జిమ్మిక్కుల వ్యాపారాలు ప్రజలు గ్రహించి సరైన మార్గంలో వెళ్ళినట్లయితే మోసపోకుండా ఉండి మేలు జరిగే అవకాశం ఉంటుంది. చిన్న వ్యాపారస్తుల పొట్ట కొట్టే ఇలాంటి వ్యాపారాలలో ఉన్న మతలబు ను గ్రహించి ప్రజలు మెదులుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి



కరీంనగర్, ప్రభాతవార్త : ఎన్నికల సంఘం తన రాజ్యాంగ స్వతం త్రతను కాపాడుకుంటూ స్వేచ్ఛా యుత, నిష్పక్షపాత, పారద ర్శక ఎన్నికలు నిర్వహించాలని ఆలిండి యా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... ఫారం6 మార్పులు, ఎన్నికల కమిషన్‌లో నమోదైనట్లు వచ్చిన అభ్యంతరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. సెప్టెంబర్ 26న భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రకటనతో ప్రజల్లో తలెత్తిన సందేహాలు నివృత్తి కాలేదని, నిర్ణయాల ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను పారదర్శకంగా ప్రజల ముందుంచాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ల జాబితా నుండి తొలగిపోకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఫారం6 మార్పులు, కమిషన్‌కు వచ్చిన అభ్యంతరాలు, నిర్ణయాత్మక ప్రక్రియపై ఒక సమగ్ర, స్వతంత్ర, పారదర్శక దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం విశ్వసనీయతపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో... పారదర్శకతకు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని అంబటి జోజి రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

భూముల రి సర్వే కార్యక్రమానికి సహకరించండి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

తెలంగాణను భూ సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రిసర్వే కార్యక్రమానికి మండలంలోని ప్రజలు రెవెన్యూ అధికారులకు సహకరించాలని స్థానిక తహసీల్దార్ డా. రాపెల్లి రాముడు కోరారు. రిసర్వేలో భాగంగా మండలంలోని మంగపేట, కిష్టంపేట, జాఫర్ఖాన్‌పేట, పెద్దంపేట, మోట్లపల్లి గ్రామాలను ఎంపిక చేయగా.. ప్రస్తుతం మంగపేట, కిష్టంపేట గ్రామాల్లో సర్వే కొనసాగుతోంది.మంగపేట గ్రామంలో గురువారం సర్పంచ్ శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ లో పాల్గొని తహసీల్దార్ మాట్లాడుతూ.. జూలై 14న నిర్వహించిన గ్రామసభలోనే రిసర్వే ప్రాధాన్యతను గ్రామస్తులకు వివరించి, అందరి భాగస్వామ్యంతో సర్వేను త్వరగా పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఇప్పటివరకు మంగపేటలో సుమారు 600 ఎకరాల భూమిని మాత్రమే రిసర్వే చేసినట్లు పేర్కొన్నారు.మిగిలిన భూముల రిసర్వేను త్వరితగతిన పూర్తి చేసి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో గ్రామసభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రైతు తమ వద్ద ఉన్న భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్, రిజిస్ట్రేషన్ పత్రాలు



తదితర డాక్యుమెంట్లతో సర్వే సిబ్బంది వద్దకు వచ్చి, తమ భూమిని చూపించి రిసర్వే చేయించుకోవాలని సూచించారు.రైతులందరూ సహకరిస్తే రిసర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేసి భూ రికార్డులను క్రమబద్ధీకరించడంతో పాటు భవిష్యత్‌లో తలెత్తే భూ వివాదాలను కూడా తగ్గించవచ్చని తహసీల్దార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ రాజు, జీపీవో రాజు, పంచాయతీ కార్యదర్శి రమ్య, పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

ఈ నెల 4న సాఫ్ట్‌బాల్

జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ నిర్వాహకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త: గోదావరిఖని ప్రభుత్వ పీజీ డిగ్రీ కళాశాల మైదానం లో ఈ నెల 4న జిల్లా స్థాయి మినీ సబ్‌జూనియర్ (అండర్-13), జూనియర్ (అండర్-17) బాలబాలికల సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి పారిపెల్లి వెంకట ఉమాపతి, కార్యనిర్వహణ కార్యదర్శి భాషబోయిన వాసు, కోచ్ రాజుల బిందు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 4న ఉదయం 9 గంటలకు గోదావరిఖని ప్రభుత్వ పీజీ డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు. మినీ సబ్‌జూనియర్ విభాగంలో 2014 జనవరి 1 నుంచి 2016 జనవరి 1 మధ్య, జూనియర్ విభాగంలో 2009 జనవరి 1 నుంచి 2011 జనవరి 1 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలోని టీజీ ఆర్ జె సి బాలుర విభాగంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టును ఇక్కడి నుంచి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలి

పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం

పెద్దపల్లి, ప్రభాతవార్త: మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని వక్తలు అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో విద్యార్థుల కోసం డ్రగ్స్ అవేర్‌నెస్, రోడ్ సేఫ్టీతో పాటు ఇండియన్ ఆర్మీలో ప్రవేశ మార్గాలపై ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. దాదాపు 500 మంది విద్యార్థులు హాజరైన ఈ వేదికపై మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాలు, వాటి బారిన పడకుండా ఉండాల్సిన పద్ధతులు, ట్రాఫిక్ నిబంధనల పాటూ బాధ్యత గల పౌరుడి బాధ్యతలను వివరించారు. దీనితో పాటు భారతీయ సైన్యంలో కెరీర్ రూపకల్పనకు ఉన్న వివిధ మార్గాలు, ఆర్మీలో చేరేందుకు అవసరమైన అర్హతలు, అవకాశాల గురించి యువతకు అవగాహన కల్పించారు. యువత చెడు అలవాట్లకు, డ్రగ్స్‌కు దూరంగా జీవిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ దేశ రక్షణ రంగంపై మక్కువ పెంచుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకట్ రెడ్డి, మాజీ సైనికులు పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ సైనికులు, అంతర్జాతీయ పర్వతారోహకులు లెంకల మహిపాల్ రెడ్డి, కళాశాల సిబ్బంది, లెక్చరర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్‌ను బర్తరఫ్ చేసి, ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త: భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే బర్తరఫ్ చేయడంతో పాటు ఎస్ఐఆర్ విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ వామపక్షాల ఐక్య కూటమి ఆధ్వర్యంలో భారత రాష్ట్రపతికి రాసిన లేఖను గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ, పాత పద్ధతిలోనే ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే విధానాన్ని పునరుద్ధరించి దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. దాదాపు 146 కోట్ల జనాభా, 99.1 కోట్ల మంది ఓటర్లు ఉన్న మన దేశంలో జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలో ఎస్ఐఆర్ పేరిట పెద్దఎత్తున ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు సుమారు 13 కోట్ల ఓట్లు తొలగించారని, 2024 నుంచి కొత్త ఓటర్ల నమోదును నిలిపివేశారని మండిపడ్డారు. ఇది పౌరుల ప్రాథమిక ఓటు హక్కును కాలరాయడమేనని, నాయకులే ఓటర్లను ఎంపిక చేసుకునే నియంతృత్వ ధోరణికి ఇది నిదర్శనమని విమర్శించారు. గతంలో ప్రధాని, ప్రతిపక్ష నేతతో పాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండే కమిటీ ద్వారా ఎన్నికల కమిషనర్ల నియామకం నిష్పక్షపాతంగా జరిగేదని గుర్తుచేశారు. మోడీ ప్రభుత్వం 2023 చట్టం ద్వారా సీజేఐని తొలగించి, తమకు అనుకూలమైన వారిని నియమించుకునేలా వ్యవహరిస్తోందని, దీనివల్ల ఎన్నికల ప్రక్రియే అనుమానాస్పదంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యుడు స్వామి, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు అనంతలక్ష్మి, దామోక లక్ష్మణ్, సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి కోడిపుంజుల రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎ. రాజేశం, సీపీఎం మండల కార్యదర్శి కల్లేపల్లి అశోక్, సీపీఐ టౌన్ సెక్రెటరీ కల్లేపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దుబాయ్‌లో గుండెపోటుతో యువకుడు మృతి

చందుర్తి: ప్రభాతవార్త చందుర్తి మండల కేంద్రానికి చెందిన చిలుక రవి 30 అనే యువకుడు దుబాయ్‌లోని షార్జాలో గుండెపోటుతో మృతి చెందాడు. రవి మృతితో స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉపాధి నిమిత్తం రవి ఓ కంపెనీలో పని చేస్తున్నాడు.మృతుడు రవికి భార్య సుజాత కుమారుడు అచ్చు. కూతురు శ్రేయ ఉన్నారు. గల్ఫ్ దేశంలో పనిచేస్తున్న యువకుడు అకస్మాత్తుగా మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి,



నేరాలు-దారుణాలు



విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ

ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని పెద్దపల్లి టాస్క్‌ఫోర్స్ ఎస్ ఐ జె.లక్ష్మణ్ రావు సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జోన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి పోలీసులు, టాస్క్‌ఫోర్స్, నార్కోటిక్ విభాగం సంయుక్తంగా విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో గంజాయి, పొగాకు ఉత్పత్తులు తదితర మత్తు పదార్థాల వాడకం వల్ల ఉత్పన్నమయ్యే ఆరోగ్య, మానసిక, సామాజిక దుష్పరిణామాలను విద్యార్థులకు విశదీకరించారు. మత్తు పదార్థాల బారిన పడి యువత తమ విలువైన జీవితాన్ని పాడుచేసుకోవద్దని హితవు పలికారు. ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగం గురించి సమాచారం అందితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ, ఆర్ ఎస్ ఐ ప్రవీణ్‌కుమార్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, రామగుండం నార్కోటిక్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

భూముల రీ సర్వేను పారదర్శకంగా, పకడ్బంధీగా నిర్వహించాలి..

అంతర్గాం, ప్రభాత వార్త :తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమం ను స్థానిక రెవిన్యూ అధికారులు పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం అంతర్గాం మండల పరిధిలోని అకెనపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే కార్యక్రమం ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఈ మేరకు మాట్లాడారు.భూ సర్వే చేసే ముందు భాద్యతగా ప్రతి ఒక్క రైతుకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు.భూముల రీ సర్వేతో ఏళ్ల కాలం నాటి భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.భూముల రీ సర్వే కార్యక్రమం ను నవంబర్ 10 లోగా పూర్తి చేయాలనీ అవసరమైతే మరింత మంది సర్వేయర్లను కేటాయించుటకు చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన, నిర్దేశిత గడువులోగా నాణ్యత తో కూడిన నిర్మాణ పనులను పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు.మండల కేంద్రం లో నిర్మిస్తున్న నూతన తహసీల్దార్ కార్యాలయం నిర్మాణ పనులను ఆరు నెలల్లోగా పూర్తి చేయాలనీ సంబంధిత పంచాయతీ రాజ్ శాఖ ఏ. ఈ.ని ఆదేశించారు. సర్ ప్రక్రియ లో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు గల్లంతు కాకుండా చూడాలని తహసీల్దార్, బూతు లెవల్ అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం తహసీల్దార్ కార్యాలయం ను సందర్శించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రెవిన్యూ అధికారులు, సిబ్బంది ని ఆదేశించారు.కార్యక్రమం లో అంతర్గాం తహసీల్దార్ పడాల ప్రసాద్ రావు, రామగుండం తహసీల్దార్ రవీందర్ రావు, నాయబ్ తహసీల్దార్ తిరుపతి, గిర్దావర్ లు రాజేందర్, రమేష్, సర్వేయర్ లలిత, అకెనపల్లి సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు....



మన్నెగూడెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ



సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమ్మడి రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు గంట గంగరాజం, సీనియర్ నాయకులు నర్సింగరావు, గోపిడి మహిపాల్‌రెడ్డి, నీలి అంజయ్య, ఆన్‌రెడ్డి రామిరెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పోరుమల్ల చేరిన రమేష్‌కుమార్ మృతదేహం

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని పోరుమల్ల గ్రామానికి చెందిన సల్లూరి రమేష్‌కుమార్ మృతదేహం గురువారం స్వగ్రామానికి చేరుకుంది. ఢిల్లీలో సోమవారం మృతిచెందినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. ఆస్ట్రేలియా నుంచి తిరిగి వచ్చిన రమేష్‌కుమార్ కొంతకాలంగా హైదరాబాద్ వెళ్లనున్నట్లు కుటుంబసభ్యులకు తెలిపి అనంతరం ఢిల్లీ వెళ్లినట్లు తెలిపారు. సోమవారం రాత్రి ఢిల్లీలో మృతిచెందినట్లు సమాచారం అందగా, మంగళవారం సారంగపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రోహిత్ కుటుంబసభ్యులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు.పార్థివదేహం గురువారం స్వగ్రామానికి చేరుకోవడంతో కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్థులు నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ ఘటనతో కుటుంబంలో, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మానసిక అనారోగ్యంతో మహిళ బావిలో పడి మృతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని మోహన్‌రావుపేట గ్రామానికి చెందిన గుండె గంగు (75) అనే మహిళ బావిలో పడి మృతి చెందిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి కుమారుడు గుండె శ్రీనివాస్ (46) తెలిపిన వివరాల ప్రకారం గుండె గంగు గత నాలుగు నెలలుగా ఆరోగ్య సమస్యలతో పాటు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఆసుపత్రిలో చికిత్స చేయించినప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. ఈ నెల 1న గుండె గంగు ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతుకుతున్న సమయంలో, ఆమె వ్యవసాయ భూమి వైపు వెళ్లినట్లు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో శ్రీనివాస్ తన పొలానికి వెళ్లి చూడగా, వ్యవసాయ బావిలో గుండె గంగు మృతదేహం నీటిపై తేలుతూ కనిపించింది. ఈ విషయంపై శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, సంఘటనపై దర్యాప్తు చేపడుతున్నారు.

పీఎం శ్రీ పాఠశాలలో ఎస్ సి ఈ ఆర్ టీ డైరెక్టర్ సందర్శన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని పెద్దలింగాపూర్ పీఎం శ్రీ పాఠశాలను గురువారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ గాజర్ల రమేష్ సందర్శించారు.ఈ సందర్భంగా పీఎం శ్రీ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రీప్రైమరీ తరగతులను సందర్శించి విద్యార్థుల అభ్యసన తీరును పరిశీలించడంతో పాటు తరగతుల నిర్వహణను అభినందించారు.ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షి ంచారు.పాఠశాలలోని వసతులు,విద్యా బోధనకు సంబంధించిన ఏర్పాట్లు బాగున్నాయని పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయ సిబ్బంది చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ అశోక్,ప్రధానోపాధ్యాయుడు సందీప్‌రెడ్డి,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు నెలనెలా 10 కిలోల సన్నబియ్యం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలంలోని నర్సక్కపేట గ్రామంలో నిరుపేదలకు సర్పంచ్ బెంద్రం శంకరమ్మ అండగా నిలుస్తున్నారు.గ్రామంలోని పేద కుటుంబాలకు ప్రతి నెలా ఒక్కొక్కరికి 10 కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందజేస్తున్నారు.ఈ సందర్భంగా శంకరమ్మ మాట్లాడుతూ..గ్రామంలోని నిరుపేదలకు తనవంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో ప్రతి నెలా బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పేదలకు సేవ చేయడం సంతృప్తినిస్తుందన్నారు.కార్యక్రమంలో ఉప్పులేటి ప్రశాంత్,రాగటి సదానందం,కొట్టేపెల్లి చందు,సుంకపాక శేఖర్,జోగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బిజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా గుర్రం అనసూర్య

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

తంగళ్లపల్లి మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా గుర్రం అనసూర్య నియమితులయ్యారు.మండల బీజేపీ అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు అనసూర్యను పార్టీ నాయకులు అభినందించి, మహిళా మోర్చాను మరింత బలోపేతం చేయాలని కోరారు.అలాగే సేవా సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా సమాజానికి విశేష సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లు,ఆయాలను రెండు అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వేన్నమనేని శ్రీధర్ రావ్,మహిళా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వేముల వైశాలి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ, జిల్లా ఉపాధ్యక్షురాలు అసాని లావణ్య, మండల ప్రధాన కార్యదర్శి కోస్ని వినయ్ యాదవ్, అంకుసాపురం సర్పంచ్ అంచె శ్రీనివాస్,ఇటిక్యాల మహేందర్,కొడం భవిత,జిందం సంతోష్,జంగం కిషన్ తదితర బీజేపీ నాయకులు,మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



కోరుట్ల వార్త



శ్రీ దుర్గాదేవి శరన్నవారాత్రోత్సవాల ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :



భారతీయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న దుర్గ నవరాత్రుల కరపత్రిక ఆవిష్కరణ ఆలయ సంఘ ఆవరణలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి శరన్న రాత్రుత్స వాలు ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, పెద్ద ఎత్తున భక్తులు ఉత్స వాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పిట్ల శంకర్, అధ్యక్షులు పిట్ట పరంధం, ఉపాధ్యక్షుడు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, కోశాధికారి ఎక్కలదేవి గోపాల్, సాంస్కృతి కార్యదర్శి పిట్ట మధు, మామిడాల మహదేవ్, సిరిపురం ప్రతీప్, పూజారి శుక్ల గారు, వార్డు కౌన్సిలర్ ఇందూరి తిరుమల వాసు, సలహాదారులు ఎంబేరి రవికుమార్, ఏం బేరి రంజిత్ కుమార్, ఏడేళ్లీ ఈశ్వర్, సంకు మనోహర్, మంచాల అన్వేష్, గుండోజి సంతోష్, ఏంబేరి ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఎస్సై , కానిస్టేబుల్ గ్రౌండ్ ఫిట్నెస్ కోచింగ్ క్యాంప్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల కాలేజ్ గ్రౌండ్ లో దుర్గాదాస్ కోచ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎస్సై కానిస్టేబుల్ గ్రౌండ్ ఫిట్నెస్ కోచింగ్ క్యాంపును ఎస్జిఎఫ్ జగిత్యాల జిల్లా సెక్రెటరీ చక్రధర్ స్థానిక 31 వ వార్డు కౌన్సిలర్ ఎలుగురి కిరణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పిఈటిఏ ప్రెసిడెంట్ వాసం నవీన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు గౌటి రవీందర్, వాసాల రాజు, పిఈటి వేణు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

గుమ్లాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో అక్టోబర్ 1న నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 30 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వారిని బస్సులో ఆపరేషన్ నిమిత్తమై రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు గుంటుక మహేష్, కార్యదర్శి బేజ్జంకి శ్రీనివాస్ రావు, గుంటుక చంద్రప్రకాష్ అడెపు మధు, ఉషాకిరణ్, పోతని ప్రవీణ్, గుంటుక సురేష్ బాబు, కుందారపు మహేందర్, యాదగిరి వరప్రసాద్ రావు,వనపర్తి చంద్రం, కేజీ కృష్ణ, పడాల నారాయణ గౌడ్, దోనె రాజేశ్వర్, గుమ్లాపూర్ ఉపసర్పంచ్ సురినేని అరుణ్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించేలా సమన్వయంతో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.. పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు విద్యా ప్రమాణాలను పరిరక్షించేందుకు అధికారులు అందరూ సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా ప్రమాణాలు, పాఠశాలల పర్యవేక్షణపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల్లో రెమిడియేషన్ ఇంటర్వె న్షన్‌ను అత్యంత పకడ్బందీగా అమలు చేస్తూ విద్యార్థుల్లోని అభ్యాసనా లోపాలను గుర్తించి సరిదిద్దాలని ఆదేశించారు. పాఠశాలల్లో స్టూడెంట్స్, టీచర్ల అటెండెన్స్ తీరును సమీక్షించి హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ నెలలో ఎంఈవోలు, సీహెచ్ఎంలు జరిపిన క్షేత్రస్థాయి సందర్శన నివేదికలతో పాటు, విద్యార్థుల అభ్యాసన స్థాయిలను అంచనా వేసే స్పాట్ అసెస్‌మెంట్ ఫలితాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో మండల స్థాయిలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించి తగు సూచనలు అందజేశారు. ఎన్‌రిచ్‌మెంట్ పీరియడ్ నిర్వహణను పరిశీలిస్తూ, అక్టోబర్ నెలకు కేటాయించిన ప్రత్యేక అభ్యాస నాంశాల అమలుకు పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. దసరా సెలవుల సమయంలోనూ విద్యార్థుల అభ్యాసన నిరంతరం కొనసాగేలా వారి స్థాయికి తగిన విధంగా హోమ్‌వర్క్ ప్రణాళికలను రూపొందించాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా లక్ష్యాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విప్‌ను కలిసిన ఉద్యోగులు



జూలపల్లి,ప్రభాతవార్త: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు,అకౌంటెంట్లు,అటెండర్లు తమ సమస్యలు పరిష్కారం చేయాలని గురువారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ని కలిసి వినతి పత్రం అందజేశారు.గత 20 సంవత్సరాలుగా సంస్థను నమ్ముకుని బ్రతుకుతున్న మాకు కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తూ తమ గోడు వెళ్ళబోసుకున్నారు.సెర్ప్ సంస్థలో ఒకే విధమైన పని చేస్తున్నప్పటికీ పక్క జిల్లాలో ఈ పెద్దపల్లి జిల్లాలో చాలా వ్యత్యాశంగా ఉందని అనేకసార్లు జిల్లా అధికార యంత్రాంగాన్ని మండల ఏపిఎం కు మా సమస్యలను తీసుకెళ్లినా కూడా పరిష్కారం కాలేదని వాపోయారు. కొన్ని మండలాలలో అకౌంటెంట్ కం ఆపరేటర్ ఒకరితోనే పని చేయించుకుంటున్నారని ఆయన ముందు ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా రికవరీ 100 శాతం ఉంటేనే మీకు జీతాలు ఇస్తామని జిల్లా అధికారులు మాపై ఒత్తిడి తీసుకొస్తున్నారని దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ డి ఆర్ డి ఓ కాలిందిని,ఏ.డి.ఆర్.డి.ఓ భూపెల్లి రవీందర్ కు ఫోన్ లో సంప్రదించి వెంటనే వీళ్ళ సమస్యను పరిష్కారం చేయాలని సూచించారు.అంతేకాకుండా ఉద్యోగులకు రాష్ట్రస్థాయిలో మీకు గుర్తింపు కల్పించడంతో పాటు ఉద్యోగానికి భద్రత కు సంబంధించిన అంశాలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ లతో ఈ విషయంపై మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడడంతో ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రకళ,మహేందర్, రమణి,పవన్,శ్రీనివాస్, ధర్మేందర్,ప్రసాద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికై గ్రామసభ



జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో గురువారం రోజున గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ కుమార్ మాట్లాడుతూ, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వికసిత్ భారత్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం, ఉపాధి,పారిశుధ్యం తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు తమ వంతు సహకారం అందించాలని,పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో గ్రామ పాలకవర్గం సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్, అంగన్వాడీ టీచర్స్, గ్రామస్థులు,మహిళలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



బడుగు బలహీన వరాల బాసట.. బిరుదు రాజమల్లు..

ఘనంగా బిరుదు రాజమల్లు 76వ జయంతి వేడుకలు..

హాజరైన ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు అని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట బిరుదు రాజమల్లు చౌరస్తాలో గురువారం ఆయన 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజమల్లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తాను రాజమల్లు ప్రియ శిష్యుడినని పేర్కొంటూ.. ఆయన ఆశయాలను కొనసా గించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజమల్లు కుటుంబ సభ్యులు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మాజీ వైస్ చైర్మన్ బిరుదు సమత స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమల్లు సతీమణి సుశీలతో పాటు నియోజక వర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అభిమానులు, అనుచ రులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్‌విండో, మార్కె ట్ కమిటీ చైర్మన్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బిరుదు రాజమల్లు సేవలు చిరస్మరణీయం

బిరుదు రాజమల్లు 76వ జయంతి,ఘన నివాళులు

ఓదెల,ప్రభాతవార్త: పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, దివంగత బిరుదు రాజమల్లు 76వ జయంతి వేడుకలను ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ వద్ద ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజమల్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ బిరుదు రాజమల్లు సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో ఉంటూ ప్రజలకు విశిష్ట సేవలందించిన నాయకుడని గుర్తుచేశారు. ఎల్ఎంబీ బ్యాంక్ చైర్మన్‌గా, సర్పంచ్‌గా, ఎంపీపీగా, ఎమ్మెల్యేగా, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు బలహీన వర్గాల అభ్యున్నతికి రాజమల్లు చేసిన కృషి ప్రశంసనీయమని, ఆయన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. పదవులను ప్రజాసేవకు వేదికగా మలుచుకుని సామాజిక న్యాయం కోసం పనిచేసిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.రాజమల్లు ఆశించిన సామాజిక న్యాయం, బలహీన వర్గాల అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన కుటుంబానికి తమ వంతు సహకారం, అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఏజీపీ దూడం ఆంజనేయులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కందుల ఆశోక్ పటేల్,నాయకులు సామ మోహన్ కుమార్, వంగ మొండయ్య, సాధాకర్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విప్‌ను కలిసిన సెర్ప్ ఉద్యోగులు

ఓదెల,ప్రభాతవార్త: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్)లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, అటెండర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గత 20 ఏళ్లుగా సెర్ప్ సంస్థను నమ్ముకుని పనిచేస్తున్న తమకు కనీస వేతనం కూడా అందడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే విధమైన పనులు చేస్తున్నప్పటికీ జిల్లాల మధ్య వేతనాలు, పని విధానాల్లో వ్యత్యాసం ఉందని తెలిపారు. తమ సమస్యలను పలుమార్లు జిల్లా అధికార యంత్రాంగం, మండల ఏపీఎంల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. కొన్ని మండలాల్లో అకౌంటెంట్ కమ్ ఆపరేటర్‌గా ఒకరితోనే రెండు బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు.అదేవిధంగా రికవరీ 100 శాతం ఉంటేనే జీతాలు చెల్లిస్తామని జిల్లా అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఉద్యోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఉద్యోగుల సమస్యలపై స్పందించిన విజయరమణారావు డీఆర్‌డీఓ కాలిందిని, ఏ.డీఆర్‌డీఓ భూపెల్లి రవీందర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఉద్యోగులకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించే అంశంపై మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. తమ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రకళ, మహేందర్, రమణి, పవన్, శ్రీనివాస్, ధర్మేందర్, ప్రసాద్, భవాని, రజిత, అనిత, కవిత, తాజ్, హరి, రామయ్య, లక్ష్మీ, లలితమ్మ, శంకర్‌తో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం..

54 మందికి వైద్య పరీక్షలు



జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో 7వ వార్డు సభ్యురాలు మానుమండ్ల రామమ్మ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీలో పలువురు ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్న విషయాన్ని గమనించిన వార్డు సభ్యురాలు మానుమండ్ల రామమ్మ, జూలపల్లి మండల వైద్య అధికారి డాక్టర్ సంపత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.సమస్యపై స్పందించిన డాక్టర్ సంపత్ రెడ్డి వెంటనే ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలను కాలనీకి పంపించి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానుమండ్ల శ్రీనివాస్,కుల పెద్దమ నుషులు నెరువట్ల శంకరయ్య,ఏదుల్ల మల్లేశం,నెరువట్ల మల్లయ్య, మానుమండ్ల వేణు,నెరువట్ల రాజు,మొదుంపల్లి సంపత్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి

డి ఆర్ డి ఓ రఘువరన్.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని డి ఆర్ డి ఓ రఘువరన్ అన్నారు.స్వచ్ఛతా హి సేవా పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం డి ఆర్ డి ఓ రఘువరన్ చెత్తను ఊడ్చి, చెత్త ను తడి,పొడి,శానిటరి వెస్ట్,స్పెషల్ కేర్ వెస్ట్ అని నాలుగు రకాలుగా విభజించి గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడ పరిసరాల పరిశుభ్రత గూర్చి అవగాహన కలిగించాలని తెలిపారు.పరిసరాల పరిశుభ్రత లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే విద్యార్థులకు రెండవ జత ఏక రీతి దుస్తులు



అందజేశారు.ఈకార్యక్రమంలో మెట్పల్లి డివిజన్ డి ఎల్ పి ఒ రాజేంద్రప్రసాద్, సర్పంచ్ గూడూరు తిరుపతి,ఉప సర్పంచ్ అనిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,పంచాయతి ఈఓ రవళి,వార్డ్ సభ్యులు,ఉపాధ్యాయులు, వి. ఒ.సునంద, ఏ ఎన్ ఎమ్ సువర్ణ,అంగన్వాడీ టీచర్స్,ఆశ కార్యకర్తలు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొమిరెడ్డి విజయ ఆజాద్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

:టీపీసీసీ రాష్ట్ర నాయకులు కొమిరెడ్డి విజయ ఆజాద్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి విజయ ఆజాద్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో విజయ ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. విజయ ఆజాద్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని



కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ అల్లూరు మహేందర్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఖలీద్, అడ్వకేట్ సురభి అశోక్, కాంగ్రెస్ యువజన నాయకుడు పెంట ప్రణయ్, కాంగ్రెస్ నాయకులు చిదుగు కృష్ణ, నాగరాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్ పల్లి కోర్టు విస్తరణకు అదనపు స్థలం కోసం కృషి చేస్తా

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

:మెట్‌పల్లి కోర్టు కాంప్లెక్స్‌కు అవసరమైన అదనపు స్థలం కోసం శాయశక్తులా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. బార్ అసోసియేషన్ సభ్యుల విన్నపం మేరకు గురువారం కోర్టును ఆనుకుని ఉన్న ఎస్ఆర్ఎస్పీ ఖాళీ స్థలాన్ని ఆయన పరిశీలించారు.కోర్టు కాంప్లెక్స్‌కు అనుకూలంగా ఉన్న ఈ భూమిని ఇరిగేషన్ శాఖ నుంచి బదిలీ చేయించేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం బార్ అసోసియేషన్ గదిలో మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమానికి అవసరమైన ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాదులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్ల



రాజేందర్, ఉపాధ్యక్షురాలు ఎం. సుమలత, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, గండ్ర ప్రవీణ్‌రావు, కట్టా నర్సాగౌడ్, పుప్పాల లింబాద్రి, ఎలాముల రాంబాబు, ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, కాజేపేట స్రవంతి, ఆకుల ప్రవీణ్, ఆకుల మానస, మోరపు చిరంజీవి, కడారి యుగందర్, లోకిని సుమిత్, సామ అనిరుద్, వంగ వేణు, అంగడి పురుషోత్తం, రజిత తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి పట్టణ సమస్యలపై బిజెపి మహాధర్నా

పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.అనూప్ రావు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త



:మెట్ పల్లి పట్టణంలో నెలకొన్న పలు మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.పట్టణంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచాలని, పెండింగ్‌లో ఉన్న సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. హిందూ శ్మశాన వాటికల్లో అవసరమైన వసతులు కల్పించాలని, పాత బస్టాండ్, డిపో, ఆరపేట ప్రాంతాల్లో బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జాతీయ రహదారి వెంట



వర్షపు నీరు నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ ద్వారా శుద్ధి చేసిన తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించాలని కోరారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని, దసరా ఉత్సవాల సందర్భంగా పట్టణంలో సుందరీకరణ, విద్యుత్ దీపాలంకరణ చేపట్టాలని సూచించారు.పట్టణ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధిత అధికారులకు బీజేపీ నాయకులు వినతులు సమర్పించారు. సమస్యలపై స్పందన లేకపోతే భవిష్యత్‌లో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు కొనసాగిస్తామని దొనికెల నవీన్ తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనుప్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు జుంగుల అనిల్‌గౌడ్, బత్తుల జగదీష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గోపనవేని రమేష్ యాదవ్, తిరుమల అర్జున్, కలికోట శ్రీకాంత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బొడ్ల ఆనంద్,పాసికంటి శ్రీనివాస్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

లలిత కళా సంస్థ స్థలాన్ని కాపాడాలి

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త

:లలిత కళా సమితి స్థలాన్ని కబ్జా నుంచి కాపాడాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్‌కు సమితి ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఆక్రమణపై చట్టపరమైన చర్యలు తీసుకుని స్థలాన్ని పరిరక్షి ంచాలని కోరారు. అధికారులు స్పందించకుంటే మెట్ పల్లి పట్టణంలో వంటావార్పు, ధర్నా, ధూంధాం, రిలే నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. అయినా సమస్య పరిష్కారం కాకపోతే అధ్యక్షుడు గోధూరు మురళి ఆమరణ నిరాహార దీక్ష చేపడతారని ప్రకటించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.



పేదలకు అండగా సీఎం సహాయనిధి

టీపీసీసీ డెలిగేట్ సుజిత్‌రావు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :

పేద ప్రజలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తోందని టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. గురువారం తన నివాసంలో రూ.8.55 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ప్రజాభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీపీసీసీ ఫిషర్‌మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దామెర రాజశేఖర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లూరి సాగర్, సల్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మా భూములు కాపాడండి

టీపీసీసీ డెలిగేట్ సుజిత్‌రావును కోరిన గ్రామస్తులు



మల్లాపూర్, ప్రభాతవార్త:

ఓబులాపూర్, ఓబులాపూర్ తండా గ్రామాల పరిధిలోని అటవీ భూములను కబ్జా ప్రయత్నాల నుంచి కాపాడాలని గ్రామస్తులు టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావును కోరారు. గురువారం ఆయనను కలిసి వినతిపత్రం అందించారు. ఓబులాపూర్-మల్లాపూర్-రత్నాపూర్ గ్రామాల మధ్య వివాదాస్పదంగా ఉన్న భూముల్లోని కొన్ని సర్వే నంబర్లపై వివాదం కోర్టు పరిధిలో ఉందని తెలిపారు. ఈ భూముల సాగుకు సంబంధించి ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా, భూముల పరిరక్షణకు అధికారులు సహకరించేలా చూడాలని కోరారు. దీనిపై సుజిత్‌రావు సానుకూలంగా స్పందించి గ్రామస్తులకు అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు తోట మాధురి రాజారెడ్డి, లకావత్ కాంతి జవహర్‌లాల్, రాంచందర్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో డైరెక్టర్ కు సన్మానం

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతి ని మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ మాల కులస్తులు రాజకీయాల్లో వెనకబడి ఉన్నారని వారిని ప్రభుత్వం గుర్తించి పదవిని కట్టబెట్టడం అభినందనీయమన్నారు. డైరెక్టర్ పదవి రావడానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస కు కృతజ్ఞతలు తెలిపారు.

సిరిసిల్ల ముఖ్యమంత్రి సభ విజయవంతం

పార్టీ కార్యకర్తలకు జిల్లా అధ్యక్షుడు సంగీతం కృతజ్ఞతలు..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

సిరిసిల్ల పట్టణంలో బుధవారం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన,బహిరంగ సభ అత్యంత విజయవంతమైందని, ఇందుకు కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్‌ధన్యవాదాలు తెలిపారు.ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ను పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి సభ విజయవంతమైన సందర్భంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అహర్నిశలు కష్టపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మండల అధ్యక్షులు,



పట్టణ అధ్యక్షులు,అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ,ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విభాగాల నాయకులు, గ్రామస్థాయి నాయకులకు, కార్యకర్తలకు జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయం ఒక వ్యక్తి లేదా కొంతమంది నాయకుల కృషి వల్ల సాధ్యం కాలేదని ప్రతి కార్యకర్త తన బాధ్యతగా భావించి చేసిన సమిష్టి కృషి ఫలితమేనని అన్నారు.ఎండను వర్షాన్ని లెక్కచేయకుండా గ్రామ,గ్రామాన తిరిగి ప్రజలను సమీకరించిన ప్రతి కార్యకర్తను అభినందించారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని నిన్నటి కార్యక్రమంలో కార్యకర్తలు చూపించిన ఉత్సాహం క్రమశిక్షణ ఐక్యత స్పష్టమైందని పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తితో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.మీ కష్టమే పార్టీ బలం,మీ ఐక్యతే కాంగ్రెస్ విజయానికి నాంది అని రాబోయే రోజుల్లో కూడా ఇదే ఐక్యతతో పనిచేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆసరి బాలరాజు యాదవ్,సత్తు శ్రీనివాస్ రెడ్డి,చేన్నమనేని ప్రశాంత్,గట్టు లింగారెడ్డి, చిట్యాల వెంకన్న,సిరిసిల్ల మహేష్, పురసాని నాగరాజు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

సిరిసిల్ల అభివృద్ధిని ఆదర్శంగా తీసుకుని కొడంగల్‌ను అభివృద్ధి చేయాలి

సీఎం సభలో నేత కార్మికుల అభివృద్ధి మాట లేదు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ ముఖ్య నాయకుల మీడియా సమావేశం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

సిరిసిల్ల అభివృద్ధిని ఆదర్శంగా తీసుకొని సొంత గడ్డ కొడంగల్ ని అభివృద్ధి చేసుకోవాలని బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ భవనంలో జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ ముఖ్య నాయకులు మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జీవన్ రెడ్డి,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్,మాజీ ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, పుట్టా మధు,మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణ్ రావు సమావేశంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సభలో కేసీఆర్, కేటీఆర్‌పై చేసిన వ్యక్తిగత విమర్శలు తప్ప సిరిసిల్ల జిల్లా అభివృద్ధి పై ఏమాత్రం మాట్లాడలేదని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో కేటీఆర్ ఆధ్వర్యంలో కట్టిన ఇల్లు పెట్టిన పొయ్యి లాగా నిర్మించిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని నేత కార్మికులకు అందించే కార్యక్రమాన్ని రూపొందించాలన్నారు. నిన్న రేవంత్ రెడ్డి ప్రారంభించిన కరీంనగర్ కలెక్టరేట్‌కు కేసీఆర్ ప్రభుత్వం నిధులు కేటాయించిందని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులకు రిబ్బన్లు కట్ చేయడం తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో కొత్తగా ఇచ్చిన పెద్ద ప్రాజెక్టు ఏమిటో సీఎం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి పనులపై ఎంపీ బండి సంజయ్



సమక్షంలో సీఎం సమాధానం చెప్పాలని అన్నారు.ప్రజా సమస్యలపై సమాధానం చెప్పకుండా ప్రశ్నించిన ప్రతిసారీ డైవర్షన్ రాజకీయాలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని విమర్శించారు. రైతులు, చేనేత కార్మికుల సమస్యలు, ఉపాధి అంశాలపై సీఎం మాట్లాడతారని ప్రజలు ఆశించారని అన్నారు. కేసీఆర్, కేటీఆర్‌పై వ్యక్తిగత విమర్శలకే సభను పరిమితం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు తెలంగాణ అభివృద్ధి పథంలో నడిచిందని, సిరిసిల్లను కేటీఆర్ అభివృద్ధికి నమూనాగా తీర్చిదిద్దారని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేపట్టిన ప్రాజెక్టులను కూడా తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు.8 వేల ఎకరాల భూముల వ్యవహారంపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరామని తెలిపారు. ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే బయట పెట్టాలని ప్రజలకు వాస్తవాలు వివరించాలని డిమాండ్ చేశారు. జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ ఫ్లైఓవర్ వరకు అనుమతులు, ప్రతిపాదనలు, లేఖలు వంటి ప్రక్రియలు గతంలోనే జరిగాయని ఇందుకు సంబంధించిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. రేవంత్ రెడ్డి సభలో అభివృద్ధి కంటే రాజకీయ విమర్శలకే ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. సిరిసిల్ల ప్రజలు అభివృద్ధిని కోరుకుంటారని, వ్యక్తిగత దూషణల రాజకీయాలను కోరుకోవడం లేదన్నారు. సిరిసిల్ల అంటే కేటీఆర్ చేసిన అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం, విద్య, మోలిక వసతులతో గుర్తింపు పొందిన ప్రాంతమని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను ఏర్పాటు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే నని, వేములవాడ, సిరిసిల్ల అభివృద్ధికి గత ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలు మరచిపోలేదన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, చివరకు కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన కలెక్టరేటునే ప్రారంభిస్తున్నారని అన్నారు. కేటీఆర్ సిరిసిల్లలో చేసిన అభివృద్ధిలో కనీసం 10 శాతం అభివృద్ధినైనా తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో చేసి చూపించాలని సవాల్ చేశారు.హుజురాబాద్ నియోజకవర్గానికి రెండో విడత దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని.సిరిసిల్లలో చేనేత రంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. రాష్ట్రంలో చేనేత రంగం పరిస్థితిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందాం కళా,మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమా , న్యాల కొండ అరుణ , డ్యావ వసంత,మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు జంగం చక్రపాణి, దేవరకొండ తిరుపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేయకపోవడంపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా డా. బీఆర్ అంబేద్కర్, నేతన్న విగ్రహాలకు పూల మాలలు వేయకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తంగళ్లపల్లి మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు సావనపల్లి బాలయ్య పేర్కొన్నారు.నవభారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్‌తో పాటు నేతన్న విగ్రహాలకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందనీ వెల్లడించారు. మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేయకుండా వెళ్లడం,అంబేద్కర్ వాదులను బాధించిందని బాలయ్య పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపల్లి గ్రామా నికి చెందిన ఎలుక మల్లేశంకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూ రైన రూ.18 వేల చెక్కును గురువారం పంపిణీ చేశారు.మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రామస్వామి,సింగిరెడ్డి వెంకట్రాంరెడ్డి, కమలా కర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చంద్రయ్య, రాజేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



హిందూ వాహిని ఉత్సవ సమితి అధ్యక్షుడిగా ఎర్రోజు సంతోష్ కుమార్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉత్సవ సమితి అధ్యక్షుడిగా ఎర్రోజు సంతోష్ కుమార్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నికయ్యేందుకు సహకరించిన ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు,యువజన సంఘాల అధ్యక్షుడు రేగుల కార్తీక్,మాజీ సర్పంచ్ మామిడి సంజీవ్,మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్,మాజీ యువజన సంఘాల అధ్యక్షుడు అమరేందర్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు దాసరి శివరాం,గత కమిటీ అధ్యక్షులు,యువజన సంఘాల సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.రానున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,ఘనంగా నిర్వహించేందుకు అందరి సహకారం తీసుకుంటామని పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ముస్తాబాద్ ప్రభాతవార్త:

నామపూర్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు బోధన అందించడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు తీసుకుంటున్నామని ప్రిన్సిపాల్ కొండ లొరెడ్డి గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు.బి ఎడ్ చేసిన అభ్య ర్థులు ఈనెల 3 నుండి 10 లోపు దరఖాస్తు చేసుకోగలరని కోరారు. వచ్చి న దరఖాస్తులనుండి అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తామని తెలిపారు.

సీఎం సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేస్తాం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గురువారం సిరిసిల్ల పట్టణంలో ఇందిరమ్మ చీరల బిల్లులు 141.48 కోట్లు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు పాలిస్టర్,మాక్స్ అసోసియేషన్, చేనేత వస్త్ర వ్యాపార, ఆసాముల సంఘం వారు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సిరిసిల్లలో ప్రజలు చూపిన స్పందన ప్రత్యేకంగా నిలిచిందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో సిరిసిల్ల చుట్టుపక్కల రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు కామారెడ్డి, సిద్దిపేట, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలు, బాల్కొండ, వేములవాడ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పవర్‌లూమ్స్ సంఘాల ప్రతినిధులు, ఆసాముల సంఘం నాయకులు, కార్మికులు, యాజమాన్య ప్రతినిధులతో సమావేశమై సభకు సంబంధించిన ఏర్పాట్లు, సహకారంపై చర్చించినట్లు తెలిపారు..నేతన్నలు, కార్మికులు, సంఘాల ప్రతినిధులు చూపిన ఐక్యత, సహకారం సభ విజయవంతంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు.సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజల సహకారం, నాయకులు-కార్యకర్తల సమష్టి కృషితో రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి కోసం ముందుకు సాగుతామని ఆది శ్రీనివాస్ వెల్లడించారు.

విద్యార్థుల దాహార్తి తీర్చిన డైమండ్ కింగ్స్,నైట్స్ యూత్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల తక్కళ్లపల్లి విద్యార్థుల సంక్షేమాన్ని కాంక్షి స్తూ యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య పేర్కొన్నారు.జగిత్యాల మండలం రూరల్ తక్కళ్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రవిన్,శేఖర్,రవిల చొరవతో డైమండ్ కింగ్స్,నైట్స్ యూత్ సభ్యులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన శుద్ధ తాగునీటి ప్లాంట్ను స్థానిక సర్పంచ్ వడ్నూరి శంకరమ్మతో కలిసి ఆయన గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నందయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల సౌకర్యార్థం యూత్ సభ్యులు ముందుకు వచ్చి వాటర్ ప్లాంట్తో పాటు శౌచాలయాలకు తలుపులు అమర్చడం గొప్ప విషయమన్నారు. యువత ఇదే స్ఫూర్తితో మున్ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలవాలని



పిలుపునిచ్చారు.అనంతరం పాఠశాల ప్రహరీ నిర్మాణ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ప్రభుత్వంతో మాట్లాడి అవసరమైన నిధులు మంజూరయ్యేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామ ఉపసర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు,యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శివగాయత్రి వృద్ధాశ్రమంలో వైద్య శిభిరం

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త.

.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ రాజ రాజేశ్వరస్వామి గుట్ట ప్రక్కనున్న శివగాయత్రివృద్ధాశ్రమంలో గురువారం వైద్య శిభిరం జరిగింది. ప్రపంచ వృద్ధాప్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ వైద్య శిభిరంలో రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణా రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు భీమానాతిని ఉమాదేవి, సభ్యులు చిత్తారి మధుకర్, సిరిపురం శ్రీనివాస్ , గుండా సురేష్, ఆశ్రమం నిర్వాహక సభ్యులు గిరి నాగభూషణం, కాలగిరి బావురెడ్డి, కప్పల చంద్రమోళి, రంగు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు. డా. శ్రీనివాస్ రెడ్డితోపాటుగా డా. రాజశేఖర్, డా శ్రవణ్ కుమార్, డా. రఘురామ్ లు ఆశ్రమంలోని వృద్ధులకు ఈ సి జి, బి పి, షుగర్, క్రియాటిన్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వృద్ధాప్యంలో ఆశ్రమంలో ఉన్న వారిని గౌరవిస్తూ, సమాజంలో అందరికీ అందే సౌకర్యాలు, వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రపంచ వృద్ధాప్య



దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, పండ్లు అందజేశామన్నారు. ఉమ్మడి కుటుంబాలకు దూరమౌతూ, న్యూక్లియర్ వ్యవస్థలో మనుగడ సాధిస్తున్నందునే వృద్ధఆశ్రమాలు పెరిగిపోతున్నాయన్నారు.

చట్టసభలకు బీసీలు పనికిరారా

బీజేపీ నాయకులు నలువాల తిరుపతి, మర్రిపెల్లి సత్యం



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలకు రాజకీయ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించడం లేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రిపెల్లి సత్యం గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరలో జరగనున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు అవకాశం ఇవ్వకుండా అగ్రవర్ణాలకు కేటాయించడం ఏంటని ప్రశ్నించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. మంత్రి పదవులు, ప్రభుత్వ సలహాదారు, కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లోనూ బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. బీసీలను మభ్యపెట్టే విధానాలను ప్రభుత్వం విడనాడి, రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రాగిల్ల సత్యనారాయణ, జుంబర్తి దివాకర్, ఇట్నేని రమేష్, రాము పాల్గొన్నారు.

టాస్క జగిత్యాల జిల్లాకు ప్రభుత్వ అవార్డు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో గురువారం జరిగిన వేడుకల్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ కు ప్రకటించిన ప్రభుత్వ అవార్డును ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. గురువారం అవార్డు పొందిన హరి అశోక్ కుమార్, వారి అసోసియేషన్ ప్రతినిధులను రవీంద్ర భారతి లో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,పొన్నం ప్రభాకర్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,ప్రభుత్వ కార్యదర్శి విజేంద్ర,సంక్షేమ శాఖ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి,టాస్క రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఎస్. ఎన్. చౌదరి,వివిధ జిల్లా ల సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యవర్గాలు అభినందించారు.

జర్నలిస్టుల సంక్షేమానికి జగిత్యాల ప్రెస్ క్లబ్ కృషి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త :

జర్నలిస్టుల సంక్షేమానికి జగిత్యాల ప్రెస్ క్లబ్ కృషి చేస్తుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.జర్నలిస్టు కష్టాల్లో ఉంటే తామున్నామంటూ జగిత్యాల ప్రెస్ క్లబ్ టి యు డబ్లు జే (ఐ జె యు) అండగా నిలిచింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్లోని ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నాగరాజును జగిత్యాల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు గురువారం పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని ఆడిగి తెలుసుకున్నారు.చికిత్స పొందుతున్న నాగరాజుకు జగిత్యాల ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులు అందజేసిన రూ.57,100 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు.. మెరుగైన వైద్యం కోసం తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవడం, మనందరి బాధ్యతని అందులో భాగంగానే నాగరాజుకు ఈరోజు ఆర్థిక సాయం చేయడం జరిగిందని పేర్కొన్నారు.రెడ్డి , జనరల్ సెక్రెటరీ కందుకూరి శశిధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యుడు ఎల్ల క్రాంతికుమార్ లు పాల్గొన్నారు. నాగరాజుకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరాలని వారు ఆకాంక్షి ంచారు.

జగిత్యాల వార్త

రెడ్ క్రాస్ స్టేట్ కమిటీకి సిరిసిల్ల శ్రీనివాస్ ఏకగ్రీవం

ఘనంగా సత్కరించిన ప్రముఖులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ఇటీవల జరిగిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన సిరిసిల్ల శ్రీనివాస్ను గురువారం పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీరామ మందిరం కమిటీ సభ్యుడు రుద్రంగి గోపాలకృష్ణతో పాటు సీనియర్ న్యాయవాదులు చిలుకమర్రి మదన్ మోహన్,ఎస్.పి. సుబ్రహ్మణ్యంలు శ్రీనివాస్కు శాలువా కప్పి, పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు.రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తూ, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు.కాగా,తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ,సన్మానించిన ప్రముఖులకు సిరిసిల్ల శ్రీనివాస్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ అవార్డు గ్రహీత సుదర్శన్ కృషికి మరో నిదర్శనం

జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో బీర్పూర్ పాఠశాల ద్వితీయ స్థానం

..!విజేతలను అభినందించిన డీఈఓ కె. రాము

బీర్ పూర్ ప్రభాత వార్త

.జగిత్యాల జిల్లా డీసీఈబీ టీచర్స్ భవన్లో పీ.ఎం.శ్రీ పథకంలో భాగంగా బుధవారం (సెప్టెంబర్ 30) జిల్లా స్థాయి క్విజ్ కాంపిటీషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని నాలుగు పీఎం శ్రీ పాఠశాలలు పాల్గొనగా, బీర్పూర్ మండలానికి చెందిన పీ.ఎం.శ్రీ ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈ.వీ.ఎస్ పాఠ్యాంశాల నుంచి అడిగిన ప్రశ్నలకు బీర్పూర్ పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థులు కాసరపు రిశ్వంత్, నేరెళ్ల రిత్విక్, చెరుపూరి రేవంత్ యాదవ్, కట్ట రిషి వర్ధన్ సమాధానాలు చెప్పి ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి (డీఈఓ) కె. రాము ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయిలో ఇటువంటి క్విజ్ పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత సృజనాత్మకత, నైపుణ్యాలను బయటకు తీయడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులను సమర్థవంతంగా తీర్చిదిద్ది పోటీలకు సిద్ధం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్, క్విజ్ కాంపిటీషన్ గైడ్ టీచర్ మ్యాన రమాదేవిలతో పాటు ఇతర ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ మ్యాన రమాదేవి కూడా డీఈఓ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సెక్టోరల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, క్విజ్ కాంపిటీషన్ జిల్లా స్థాయి ఆర్గనైజర్లు, జిల్లా ప్యానల్ నోడల్ ఆఫీసర్ ప్రసాద్, గుర్రం సత్యనారాయణ, కే. శ్రీనివాస్, శ్రీధర్, మచ్చ మహేష్, హెచ్ఎం జూపాక సుదర్శన్, ఉపాధ్యాయురాలు మ్యాన రమాదేవి, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి

కరీంనగర్, ప్రభాతవార్త

:ఎన్నికల సంఘం తన రాజ్యాంగ స్వతంత్రతను కాపాడుకుంటూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికలు నిర్వహించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి జోజి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫారం6 మార్పులు, ఎన్నికల కమిషన్‌లో నమోదైనట్లు వచ్చిన అభ్యంతరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. సెప్టెంబర్ 26న భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రకటనతో ప్రజల్లో తలెత్తిన సందేహాలు నివృత్తి కాలేదని, నిర్ణయాల ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను పారదర్శకంగా ప్రజల ముందుంచాలని సూచించారు.అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ల జాబితా నుండి తొలగిపోకుండా



తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఫారం6 మార్పులు, కమిషన్‌కు వచ్చిన అభ్యంతరాలు, నిర్ణయాత్మక ప్రక్రియపై ఒక సమగ్ర, స్వతంత్ర, పారదర్శక దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం విశ్వసనీయతపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్న నేపథ్యంలో... పారదర్శకతకు బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని అంబటి జోజి రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:

మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా,గురువారం కరీంనగర్ జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లాకేంద్రంతోపాటు పలు ప్రాంతాల్లో జయపాల్ రెడ్డి అభిమానులు సంబరాలతో పాటు అన్నదానం,రక్తదానం, సేవా కార్యక్రమాలు చేపట్టారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని పలువురు ఆకాంక్షి చారు.కరీంనగర్ లోని మైత్రి టవర్స్ లో మిత్ర మండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మైత్రి చానల్ ఎండీ బొల్లినేని సుజన్ రావు,ప్రముఖ వ్యాపారవేత్త శ్రీపతిరావు హాజరయ్యారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.జయపాల్ రెడ్డి పుట్టినరోజు అంటేనే ఓ ప్రత్యేకమైన రోజని,మైత్రి చానల్ ఎండీ సుజన్ రావు అన్నారు. ఆయన వ్యాపార రంగంలో తనదైన ముద్రవేసుకుంటూ ఇటు ప్రజా



సేవలోనూ ఎల్లవేలలా ముందుంటున్నారని కొనియాడారు.ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తు,సామాజిక కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ ముందుకెళ్తున్నారని తెలిపారు.

వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ప్రభుత్వ వృద్ధుల, దివ్యాంగుల వసతి గృహంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్. శివకుమార్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్యులు వృద్ధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. వృద్ధులకు పండ్లను పంపిణీ చేసిన అనంతరం జడ్జి యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ... వయోవృద్ధుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమానికి న్యాయ



సేవా సంస్థ ప్రాధాన్యత ఇస్తుందని, వృద్ధులను గౌరవించి ఆదరించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డా. రాజగోపాల్ రావు, న్యాయవాదులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో ఆయిల్‌పామ్ గెలల కొనుగోలు ప్రారంభం

రైతులకు టన్నుకు రూ.24,025 గిట్టుబాటుధర

తిమ్మాపూర్, ప్రభాత వార్త,అక్టోబర్ 1

: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో ఆయిల్‌పామ్ సాగు చేసిన రైతులకు గెలల కోత ప్రారంభమై ఆదాయం సమకూరుతోంది. మండల వ్యవసాయ, ఉద్యాన శాఖలు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో గురువారం ఆయిల్‌పామ్ గెలల కొనుగోలు ప్రారంభించారు. 2023లో నాటిన ఆయిల్‌పామ్ మొక్కలు ప్రస్తుతం దిగుబడికి రావడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో గెలల కోత చేపట్టి, తెలంగాణ ఆయిల్ ఫెడ్ అధికారులు కొనుగోలు చేస్తున్నారు. మండలంలో సుమారు 250 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని తెలంగాణ ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ చి. రోహిత్ తెలిపారు. ప్రస్తుతం రైతులకు టన్నుకు రూ.24,025 ధర లభిస్తోందన్నారు.మండల వ్యవసాయ అధికారి సురేందర్ మాట్లాడుతూ వరికి



ఆయిల్‌పామ్ మంచి ప్రత్యామ్నాయ పంటగా నిలుస్తుందని తెలిపారు. ఉద్యాన అధికారి బి. రవళి మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్‌పామ్ మొక్కలను 90 శాతం రాయితీపై, డ్రిప్ పరికరాలను 70-90 శాతం రాయితీపై అందిస్తోందని తెలిపారు. తోటల నిర్వహణకు ఎకరానికి సంవత్సరానికి రూ.4,200 చొప్పున సహాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, నీ.వీలు, గిబివీలినీనిదీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు బాధితుల రిలే నిరాహార దీక్ష ప్రారంభం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

నాలుగు లైన్ల ప్రధాన రహదారి కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు పూర్తి కాబోతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా చిగురుమామిడి మండల కేంద్రం లో ఇండ్లు కోల్పోతున్న దాదాపు వందలాది మంది బాధితులు న్యాయం కోసం రిలే నిరాహార దీక్ష బాట పట్టారు. గురువారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక దీక్ష లో కూర్చున్న బాధితులు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు లో ఇండ్లు కోల్పోతున్న వారికీ కచ్చితంగా నష్ట పరిహారం ఇవ్వాలని లేదంటే బైపాస్ రోడ్డు వేయాలని కోరుతున్నారు.నష్ట పరిహారం తో బాటు 66 ఫీట్ల వరకే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. రోడ్డు వెడల్పు లో సుమారు 211 ఇండ్లకు నష్టం జరుగుతుందని, 100 ఇండ్లను పూర్తిగా కూల్చాల్సి వస్తుందని అంటున్నారు. గ్రామం లో నుండి రోడ్డు వేయాలంటే కచ్చితంగా 80 ఫీట్లు తీస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని అంటున్నారు.అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఏదో మొక్కుబడిగా గ్రామ సభలు నిర్వహించి చేతులు దులుపు కుంటున్నారని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు న్యాయం చేయకుండా బలవంతంగా ఎవరి ఇండ్లను అయినా తొలగించే పరిస్థితి వస్తే



ఊరుకునేది లేదని తెగేసి తేల్చి చెబుతున్నారు. ఈ రిలే నిరాహార దీక్ష లో సింగపురం బాలరాజ్, గుగ్గిళ్ల వేణుమాధవ్, ఉల్లెంగుల తిరుపతి, పన్యాల రాజిరెడ్డి,చిటుమల్ల లక్షి మ్మ, పాశం పోచవ్వ, అన్న లక్షి మ్మ, ఉల్లెంగుల స్వర్ణ, కాటం రజిత,, గుగ్గిళ్ల శ్రీలత గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. తొలి రోజు విజయవంతంగా పూర్తి అయినట్లు తెలిసింది. మొదటి రోజు దీక్షకు బీఆర్ఏస్ పార్టీ నాయకులు మద్దతు ప్రకటించి దీక్ష శిబిరం వద్దకు వచ్చి బాధితులకు భరోసా ఇచ్చారు.

కరీంనగర్ వార్త

అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ లో ఘనంగా దాండియా వేడుకలు



కొత్తపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త

కొత్తపల్లి లోని అల్ఫోర్స్,ఇటెక్నో స్కూల్ మైదానంలో బతుకమ్మ దాండియా వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి వారి సతీమణి వనజ నరేందర్ రెడ్డి తో హాజరై మాట్లాడుతూ బతుకమ్మను పూజించినట్లయితే ప్రకృతిని కొలిచినట్లే అని ఈ పండుగ చాలా ఉత్సాహవంతమైనదని పల్లెల్లో నేటికీ తరగని వైభవం ఉన్నదని బతుకమ్మ పాటలు చేసే కోలాట విధానం, తెలంగాణ ప్రజల జీవన ప్రతిబింబం అని అన్నారు ప్రకృతిలో లభించే రంగురంగుల తీరక్క పూలతో బతుకమ్మను మహిళలు అందంగా పేర్చి సాంప్రదాయ దుస్తులను ధరించి బతుకమ్మను ఆడుకుంటారని అన్నారు వేడుకలలో భాగంగా విద్యార్థినిలు మహిళా సిబ్బంది ఆకర్షణీయమైన బతుకమ్మలను వివిధ అంశాల పేరిట పేర్చి ఆకర్షణనీయమైనా పాటలపై దాండియా నృత్యాలు చేశారు. కార్యక్రమంలో అల్ఫోర్స్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

కేల్లెడు లో గ్రామసభ



. మానకొండూర్, ప్రభాతవార్త:

మండలంలోని కేల్లెడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం విబిజీ రామ్ జి గ్రామసభ సర్పంచ్ ఆడెపు రజిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో పలు అభివృద్ధి పనులపై తీర్మానం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రజిత విజయ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని , సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మల్లయ్య, వార్డు సభ్యురాలు తిరుమల, పంచాయతీ కార్యదర్శి తిరుమలేష్, ఏపీవో శ్రీనివాస్, టీఏ సత్యానంద్, ఎఫ్ఏ తిరుపతి, కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

మర్రి చెట్టు తొలగింపు పై ఆవేదన

చిగురుమామిడి, ప్రభాత వార్త



:చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామస్థులు రోడ్డు వెడల్పు లో భాగంగా తొలగిస్తున్న చాలా సంవత్సరాల వయస్సు కలిగిన మర్రి చెట్టు వద్దకు చేరుకొని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు మర్రి చెట్టుతో ఎంతో అనుబంధం ఉన్నదని, చిన్నప్పటి నుండి చెట్టు కింద ఆడుకున్నామని అంటున్నారు. ముఖ్యంగా మోడల్ స్కూల్ విద్యార్థులకు ఈ మర్రి చెట్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, బాటసారులు సైతం సేద తీరుటకు చక్కటి నీడను ఇచ్చే ఈ మర్రి చెట్టు ఇక నుండి కనిపించకుండా పోతుందేమోనని బాధను వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఈ చెట్టు ను రక్షి ంచే విధమైన చర్యలు చెపట్టాలని కోరుతున్నారు.

రోడ్లు, నాలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు మున్సిపల్ కమిషనర్ జి. కిషన్

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణ పరిధిలో రోడ్లు, నాలాలు (మురికి కాలువలు) ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా, వ్యాపార సామగ్రిని ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. కిషన్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పట్టణంలోని ప్రధాన రోడ్లు, మురికి కాలువలను ఆక్రమించి కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే కొందరు వ్యాపారస్తులు తమ దుకాణాలలోని సామాగ్రిని, వస్తువులను రోడ్లపై, నాలాలపై ఉంచడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు, ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్లు, నాలాల ఆక్రమణలకు పాల్పడకూడదని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పట్టణ సుందరీకరణకు, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. మున్సిపాలిటీ



నిబంధనలను అతిక్రమించి, రోడ్లు, డ్రైనేజీలను ఆక్రమించే వారిపై ఖితెలంగాణా పురపాలక పరిపాలనా చట్టం 2019ఖి ప్రకారం చట్టపరమైన, కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ కిషన్ స్పష్టం చేశారు.

వివాహేతర సంబంధం అనుమానంతో కిరాతకం
సుపారీ ఇచ్చి... యువకుడి దారుణ హత్య
వివరాలు వెల్లడించిన ఏసిపి మాధవి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే కక్షతో ఓ భర్త పక్కా ప్రణాళికతో దారుణ హత్యకు పాల్పడ్డాడు. లక్షల్లో సుపారీ మాట్లాడి ఏకంగా తొమ్మిది మందితో ముఠాగా ఏర్పడి యువకుడిని కిరాతకంగా మట్టుబెట్టాడు. హుజురాబాద్ ఎస్.ఆర్.ఎస్.పి కాలువ వద్ద వెలుగుచూసిన ఈ హత్య కేసుకు సంబంధించిన వివరాలను గురువారం సాయంత్రం హుజురాబాద్ డివిజన్ ఏసిపి వాసంశెట్టి మాధవి విలేకరుల సమావేశంలో వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రధాన నిందితుడు అమరగొండ ప్రశాంత్ (ఏ1), మృతుడు రాకేష్ ఒకే గ్రామానికి చెందినవారని, తన భార్యతో రాకేష్ వివాహేతర సంబంధం కలిగి ఉన్నదని ప్రశాంత్ అనుమానం. ఈ విషయమై గతంలో ఇద్దరి మధ్య గొడవలు జరగడంతో గ్రామ పెద్దల సమక్షంలో పంచాయితీ కూడా జరిగిందని, అయినా ప్రశాంత్ మనసులో పగ చల్లారలేదు. పాత కక్షలను మనసులో పెట్టుకుని రాకేష్‌ను ఎలాగైనా అంతమొందించాలని విచారణలో వెల్లడైనట్లు ఏసిపి తెలిపారు. ఇందుకోసం గతంలో తన దగ్గర డ్రైవర్‌గా పని చేసిన రాజ్ కుమార్ (ఏ2)ను సంప్రదించాడని, ఈ హత్య కోసం మొత్తం 9 మందితో ఓ గ్యాంగ్‌ను ఏర్పాటు చేశాడని, హత్యకు సహకరించినందుకు గాను ఏ2, ఏ3, ఏ4 లకు తలా రూ. 1,00,000, మిగిలిన ఐదుగురికి (ఏ5 నుంచి ఏ9 వరకు) తలా రూ. 20,000 ఇచ్చేలా సుపారీ ఒప్పందం కుదుర్చుకున్నాడని తెలిపారు. పక్కా ప్రణాళికలో భాగంగా సెప్టెంబర్ 27వ తేదీన ఏ2 రాజ్ కుమార్.. మృతుడు రాకేష్ తో పరిచయం పెంచుకుని, మద్యం తాగుదామని బైక్‌పై హుజురాబాద్ మీదుగా పెద్దపాపయ్యపల్లి శివారులోని కాలువ వద్దకు



తీసుకెళ్లాడని, అప్పటికే అక్కడ మాటు వేసిన ప్రశాంత్, ఇతర నిందితులు రాకేష్ పై కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారని అన్నారు. ప్రాణభయంతో తప్పించుకునేందుకు ప్రయత్నించగా.. ప్రశాంత్ కత్తితో రాకేష్ గొంతుకోసి దారుణంగా హత్య చేశాడని, అనంతరం మృతదేహాన్ని కాలువలో పడేశారని తెలిపారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. అక్టోబర్ 1, 2026న ఎల్లారెడ్డిపేట గ్రామ బస్టాండ్ వద్ద నిందితులు ఉన్నట్లు పక్కా సమాచారం అందుకున్నారు. వెంటనే అక్కడికి చేరుకుని ప్రధాన నిందితుడు అమరగొండ ప్రశాంత్ (ఏ1)తో పాటు రాజ్ కుమార్ (ఏ2), అమరగొండ రిత్విక్ (ఏ3), చుమ్ముల అఖిల్ (ఏ4)లను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారి వద్ద నుంచి నేరానికి వాడిన కత్తులు, రెండు ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. ఈ కేసులో పరారీలో ఉన్న మిగతా ఐదుగురు నిందితులు టి. అఖిల్ (ఏ5), రాహుల్ (ఏ6), బి. చందు (ఏ7), బి. అజయ్ (ఏ8), గణేష్ (ఏ9)ల కోసం ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించి గాలింపు ముమ్మరం చేసినట్లు ఏసిపి మాధవి వెల్లడించారు. ఈ సమావేశంలో టౌన్ సిఐ బి. కరుణాకర్, ఎస్ఐ రవితో పాటు పోలీసులు ఉన్నారు.

గూడూరులో ఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల పిఆర్‌ఏ సర్వే
గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే కీలకం: డీన్ డా. భూపాల్ రాజ్

కమలాపూర్: ప్రభాత వార్త

.రూరల్ అగ్రికల్చరల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రామ్ లో భాగంగా గూడూరు గ్రామంలో ఎస్ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థుల ఆధ్వర్యంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పిఆర్ఏ) కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని వ్యవసాయ పరిస్థితులు, సహజ వనరులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, గ్రామాభివృద్ధికి అవసరమైన అంశాలను గుర్తించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు గ్రామ ప్రజలు, రైతులతో కలిసి పీఆర్ఏ మ్యాపింగ్, వనరుల గుర్తింపు, సీజనల్ క్యాలెండర్, గ్రామ సమస్యల విశ్లేషణ వంటి అంశాలపై చర్చించి వారి అనుభవాలు, అభిప్రాయాలను సేకరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఆర్ యూనివర్సిటీ డీన్ డా. భూపాల్ రాజ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యమే కీలకమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులతో ప్రత్యక్షంగా పనిచేయడం ద్వారా విద్యార్థులకు వ్యవసాయ రంగంలోని వాస్తవ పరిస్థితులపై అవగాహన పెరుగుతుందని, రైతుల సమస్యలను అర్థం చేసుకుని శాస్త్రీయ పరిజ్ఞానాన్ని వారికి



చేరవేయడంలో వ్యవసాయ విద్యార్థులు వారధిగా నిలవాలని సూచించారు.గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్ మాట్లాడుతూ.. గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు విద్యార్థులు నిర్వహించిన పీఆర్ఏ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలతో గ్రామాభివృద్ధి ప్రణాళికలు మరింత పటిష్టంగా రూపొందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు గ్రామీణ సామాజిక పరిస్థితులు, వ్యవసాయ సమస్యలు, రైతుల అవసరాలు, భాగస్వామ్య అభివృద్ధి విధానాలపై ప్రత్యక్ష అనుభవం లభించింది. కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు పండ్లు పంపిణీ..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ప్రధానమంత్రి సేవా సంకల్ప అభియాన్ లో కార్యక్రమంలో భాగంగా బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి సదన్ మానసిక వికలాంగుల పాఠశాలలో గురువారం దివ్యాంగ విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. బిజెపి నాయకులు పాఠశాల సందర్శన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ పాల్గొని మానసిక వికలాంగుల పిల్లలకు పండ్లు పంపిణీ చేస్తూ ఆరోగ్యకరమైన జాగ్రత్తలు



తీసుకోవాలని వారిపట్ల అన్యోన్యంగా ఉంటూ మానవ సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బచ్చు శివకుమార్, టంగుటూరి రాజ్ కుమార్, పొనగంటి రవికుమార్, సతీష్, దయ్యాల ప్రభాకర్, ఎండి నసీరుద్దీన్, సిరియాల విజయ్,యామసాని సమ్మయ్య, కడెం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



మార్కెట్ యార్డ్ కు మూడు రోజులు సెలవు.. మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న



జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద కాటన్ మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట మార్కెట్ యార్డ్ కు మూడు రోజులు సెలవు ఉన్నందున రైతులు గమనించగలరని మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 02 వ తేదీ శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా, 03వ తేది శనివారం సెలవు, ఆదివారం 04వ తారీకు సాధారణ సెలవు ఉన్నందున మూడు రోజులు సెలవుల సందర్భంగా మార్కెట్ యార్డు మూసివేసి ఉంటుందని రైతులు గమనించి తిరిగి సోమవారం మార్కెట్ యార్డ్ తిరిగి పున ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. రైతులు తమ సరుకులను మార్కెట్ యార్డ్ కు తరలించకుండా సోమవారం తీసుకొని రాగలరని మార్కెట్ చైర్ పర్సన్ స్వప్న రైతులను కోరారు.

నేడు మద్యం, మాంసం దుకాణాలు బంద్



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నేడు (అక్టోబర్ 2వ తేదీన) హుజురాబాద్ డివిజన్ వ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలను పూర్తిగా మూసివేయాలని అధికారులు ఆదేశించారు. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ, స్థానిక పోలీసు అధికారులు తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఖిడ్రై డేఖి అమలులో ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా హుజురాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో ఉన్న వైన్ షాపులు, బార్లు, కల్లు కాంపౌండ్‌లతో పాటు మాంసం విక్రయ కేంద్రాలను సైతం తప్పనిసరిగా మూసి ఉంచాలని సూచించారు.ఎవరైనా అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసి, నిబంధనలు ఉల్లంఘించి దొంగచాటుగా మద్యం లేదా మాంసం విక్రయాలకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు నిబంధనలను విధిగా పాటించి అధికారులకు సహకరించాలని వారు కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు.



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ హిమ్మత్నగర్ ప్రాథమికోన్నత పాఠశాల లోని విద్యార్థులకు గురువారం ఆర్ బి ఎస్ కే జమ్మికుంట బృందం ఆధ్వర్యములో వైద్యుడు అభిలాష్ రెడ్డి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ పాఠశాలలో మొత్తం 25 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా అందులో అరవింద్,అక్షి త కుమారులకు కొద్దిగా స్పీచ్ ప్రాబ్లం ఉన్నదని గుర్తించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోనె సత్యం,సీనియర్ ఉపాధ్యాయులు వేణు,రవళి,ప్రియాంక,ఫార్మసిస్ట్ రసమ్య, ఏ ఎన్ ఎం స్వర్ణలతలు పాల్గొన్నారు.

నిరంతర ప్రజాసేవకుడు బిరుదు రాజమల్లన్న సేవలు మరువలేనివి

సీనియర్ న్యాయవాది ఉప్పు రాజన్న ఘనంగా మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లన్న 76వ జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతర ప్రజాసేవకుడు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లన్న సేవలు మరువలేనివని సీనియర్ న్యాయవాది ఉప్పు రాజన్న అన్నారు. మాజీ ఎమ్మెల్యే కీ శే బిరుదు రాజమల్లన్న 76వ జయంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల మల్లన్నతో కలిసి బిరుదు రాజమల్లన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి వేడుకలను చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిరుదు రాజమల్లన్న తన తుది శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పని చేశారన్నారు. నందమూరి తారక రామారావు వీరాభిమానిగా అప్పుడు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన వెంటనే నడిచి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. 1994లో పెద్దపెల్లి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీ సాధించి విజయం సాధించారన్నారు. అన్నా అంటే నేనున్నాననే స్ఫూర్తితో అనునిత్యం పేద ప్రజల సమస్యలపై కృషి చేస్తూ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సహకారంతో పెద్దపల్లిలో రాయమల్లన్న విగ్రహ ఏర్పాటుకు, ఆయన ఆశయాల సాధనకు అభిమానులు, ఆత్మీయ



కుటుంబ సభ్యులందరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య, కౌన్సిలర్ కొమ్ము సుధాకర్, మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ ఏడెల్లి శంకరన్న, మున్నూరు కాపు సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు జడల సురేందర్, సీనియర్ నాయకులు సయ్యద్ మస్రత్, కలవలశంకర్, అమిర్శెట్టి రామస్వామి, తోట శంకర్, కాలువ గట్టయ్య, కొమ్ము సత్య నారాయణ, అమిర్ శెట్టి సతీష్, మెంగోని సంపత్, వరాల సంపత్, భూత్కూరి నర్సింగ్, శ్రీపతి ప్రభాకర్, ఆసిఫ్, రాపెల్లి తిరుపతి, నాగుల ఓదెలు, ఉప్పు రాంచందర్, తాళ్ళ కళ్యాణ్ తదితరులున్నారు.

అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తాం

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి మహిళకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య తెలిపారు. గురువారం పెద్దపల్లి 2, 6, 21, 27, 30వ వార్డుల్లో తెలంగాణ ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ కానుక ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పాల్గొని స్థానిక కౌన్సిలర్లతో కలిసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, ఆర్థిక భద్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు అభినందనీ యమన్నా రు. ఇందిరమ్మ చీరల పంపిణీ ద్వారా మహిళల్లో ఆనందం వెల్లివిరిసిందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో



పెద్దపల్లి పట్టణంలోని 36 వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పస్తం లక్ష్మి జంపయ్య, వెన్నం సుజాత రవీందర్, వునుకొండ సరస్వతి వైకుంఠం, మాక్స్‌దా బేగం శంశీర్ బేగ్‌లతో పాటు వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, మెప్మా ఓబీలు, స్థానిక వార్డు మహిళలు, ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులే ఊపిరిగా.. సేవలే చిరునామాగా!



సుల్తానాబాద్,ప్రభాత వార్త: జెడ్పీ హెచ్ఎస్ రేగడిమద్దికుంట పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (సోషల్) సరూప రాణి ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీగిరి తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సహచర ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సోషల్ ఫోరం నాయకులు శ్రీనివాస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, రిటైర్డ్ హెచ్ఎం రాధాస్వామి,ఉపాధ్యాయులు రవీందర్, రాజయ్య, గంగా, శ్రీనివాస్, నాగరాణి, సరోజ తదితరులు సరూప రాణిని ఘనంగా సత్కరించారు. విద్యార్థుల పట్ల ఆమె చూపిన ఆప్యాయత, సామాజిక శాస్త్ర బోధనలో కనబరిచిన అంకితభావాన్ని కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆమె శేష జీవితం సుఖశాంతులతో, ఆనందంగా, ప్రశాంతంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం సరూప రాణి కార్యక్రమానికి హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

4న జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఎంపికలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: ఆసిఫాబాద్ జిల్లాలో అక్టోబర్ 11వ తేదీ నుంచి నిర్వహించనున్న 12వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈనెల 4న సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అథ్లె టిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గట్టయ్య తెలిపారు. అండర్ 10, 12, బాలబాలికలకు నిర్వహించ నున్న పోటీల్లో అర్హులైన క్రీడాకారులు అర్హత ధ్రువ పత్రాలతో రిపోర్ట్ చేయాలని అన్నారు. జూనియర్ అథ్లెటిక్స్ జిల్లా స్థాయి ఎంపికలు హైదరా బాద్లో నవంబర్ 14 నుంచి 16వరకు నిర్వ హించనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈనెల 4న పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు అథ్లెటిక్స్ అసోసి యేషన్ జిల్లా కార్యదర్శి గట్టయ్య తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు సులా నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 9 గంటలకు అర్హత పత్రాలతో రిపోర్టు చేయాలని ఇతర వివరాల కోసం ప్రణయ్ 96183 36976 సెల్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.



మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలి

పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం

ఎద్దపల్లి, ప్రభాతవార్త: మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని వక్తలు అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో విద్యార్థుల కోసం డ్రగ్స్ అవేర్‌నెస్, రోడ్ సేఫ్టీతో పాటు ఇండియన్ ఆర్మీలో ప్రవేశ మార్గాలపై ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. దాదాపు 500 మంది విద్యార్థులు హాజరైన ఈ వేదికపై మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాలు, వాటి బారిన పడకుండా ఉండాల్సిన పద్ధతులు, ట్రాఫిక్ నిబంధనల పాటూ బాధ్యత గల పౌరుడి బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకట్ రెడ్డి, మాజీ సైనికులు పల్లె శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ సైనికులు, అంతర్జాతీయ పర్వతారోహకులు లెంకల మహిపాల్ రెడ్డి, కళాశాల సిబ్బంది, లెక్చరర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఓదెల విద్యార్థులు

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన పేరం అక్షయ సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు, బీరం అరవింద్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ, విద్యార్థులు ఇదే స్ఫూర్తితో క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు పాఠశాల పీడీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎంపికైన విద్యార్థులు అక్టోబర్ 2, 3, 4, 5 తేదీలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

పెద్దపల్లి వార్త



ప్రజల సహకారంతో నేరాల నియంత్ర

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించం

ఎన్టీపీసీ ఎస్‌హెచ్ఓగా బి. వెంకట్‌స్వామి బాధ్యతల స్వీకరణ



ఎన్టీపీసీ,ప్రభాతవార్త: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎన్‌టీ పీసీ పోలీస్‌స్టేషన్ ఎస్‌హె చ్ఓగా బి. వెంకట్‌స్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఇక్కడ విధులు నిర్వహి స్తున్న ఉదయ్ కిరణ్‌ను అంతర్గాం పోలీస్‌స్టేషన్‌కు, అంత ర్గాంలో విధులు నిర్వహిస్తున్న వెంకట్‌స్వామిని ఎన్‌టీపీసీ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం వెంకట్‌స్వామి మాట్లాడుతూ ఎన్‌టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సామాన్య ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు.



ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలి

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. రామగుండం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బి. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల నివేదికల పేరుతో ఉపాధ్యా యులపై అదనపు భారం మోపవద్దన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ బి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంటనే విడుదల చేసి, వేతన సవరణ సంఘాన్ని ప్రకటించాలని కోరారు. 2003 తర్వాత నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజే యాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉమామ హేశ్వర్, ప్రధాన కార్యదర్శి రమేష్, కిరణ్, వెంకటరాజం పాల్గొన్నారు.

అంకితభావంతో సేవలందించిన ఎన్‌టీపీసీ ఉన్నతాధికారికి ఘన సన్మానం

ఎన్టీపీసీ,ప్రభాతవార్త: ఎన్‌టీపీసీ మహారత్న సంస్థలో సుదీర్ఘకాలం అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంతను ఆయన నివాసంలో పలువురు సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి, పదవీ విరమ ణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సంస్థకు ఆయన అందిం చిన విశిష్ట సేవలను కొనియాడారు.కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయ కులు చి. ఉపేందర్, టి. అశోక్, వి. శ్రీనివాస్‌రెడ్డి, జి. సత్యనారాయణ, జి. తిరుపతి, కె. రాజమోళి తదితరులు పాల్గొన్నారు.



మానవత్వమే వారి సహృదయం...

నిరుపేదలకు ఆపన్న హస్తమే వారి నేస్తం

చికిత్సకు ఐదు లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త: నియోజకవర్గంలో ఎవరికి ఆపద వచ్చిన వారికి అండగా నిలవడమే కర్తవ్యం గా ఎంతో పెద్ద మనసుతో సహృదయాన్ని చాటుకుంటున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. నియోజకవర్గంలో నిరుపేదలు ఎవరు మరణించిన వారికి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వారి కుటుంబాలకు భరోసానిస్తూ వస్తున్నారు. మరో ప్రక్క అనారోగ్యాలతో గురై కార్పొరేట్ వైద్య చేయించుకోలేని వారికి, ప్రమాదాల బారిన పడి వైద్య ఖర్చులు భరించలేని వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి నుండి ఎల్ వో సి లు మంజూరు చేయడం తోపాటు, వివిధ ఆస్పత్రులలో చికిత్స పొంది, వైద్య ఖర్చుల బిల్లులు పెట్టుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులను మంజూరు చేస్తూ నిరుపేదలకు ఆపన్న హస్తం అందించడమే తన ప్రథమ కర్తవ్యం గా ముందుకు సాగుతున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పట్ల నియోజక వర్గ ప్రజలు సంతృప్తిలో ముందుకు సాగుతున్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన తాళ్ల పెల్లి రాజయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని కార్పొరేట్ వైద్యం చేయించుకునేందుకు ఐదు లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరు చేసి, మరోసారి వారి ఔన్నత్యాన్ని చాటుకొని అండగా నిలిచారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. వైద్యం చేయించుకునేందుకు ఎల్ఓసిని మంజూరు చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు చొప్పదండి కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, తాళ్ల పెల్లి కనకయ్య, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, చీకట్ల లచ్చయ్య, పెద్ది రాజేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.





మిషన్ ఇంద్రధనుష్ చిన్నారుల పాలిట సంజీవని

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: చిన్నారులను ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా కాపాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మిషన్ ఇంద్రధనుష్ భావితరాల పాలిట సంజీవని అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి కొనియాడారు. రాగంపేట అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించిన అంగన్‌వాడీ మిలన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మిషన్ ఇంద్రధనుష్ తో మారుమూల పల్లెలు, గిరిజన తండాల్లోనూ డిప్తీరియా, పోలియో, ధనుర్వాతం, తట్టు సహా 12 ప్రాణాంతక వ్యాధులకు ఉచితంగా వ్యాక్సిన్లు వేస్తున్నారని తెలిపారు. ప్రతి చిన్నారికి, గర్భిణీకి సంపూర్ణ వ్యాక్సినేషన్ అందిస్తూ దేశంలో శిశు మరణాల రేటును అపూర్వంగా తగ్గించిన ఘనత మోడీ సర్కార్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మొగిలి మహేష్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సురేష్, నాయకులు రాపెల్లి శ్రీనివాస్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు రాజు, సోషల్ మీడియా కన్వీనర్ గుండె వెంకటేష్, సింగసాని నరేష్, దామెర మధుసూదన్ రెడ్డిలతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు నజిమ, సరోజన, ఎల్లమ్మ, కళావతి, ఆశా కార్యకర్తలు లలిత, శారద, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

పచ్చదనం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా గురువారం చొప్పదండి పట్టణ కేంద్రం లోని 14వ వార్డ్ లో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ 14వ వార్డ్ కౌన్సిలర్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మొక్కల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హాజరై మొక్కలను పంపిణీ చేసి అనంతరం మున్సిపల్ నిధుల నుండి ఏర్పాటు చేసిన నూతన బోర్ మోటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్స్ గుర్రం సుజిత్ రెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి,చిల్ల అర్చన శ్రవణ్, కొత్త సుమలత గంగారెడ్డి, జిట్ట మంగ కుమార్,వడ్లూరి అనుష శ్యామ్ సుందర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజనపురం చందు, సింగిల్ విండో డైరెక్టర్ కొట్టే చందు నాయకులు గుర్రం రమేష్ బొడిగే తిరుపతి దూస రవి, మెరుగు లచ్చయ్య మున్సిపల్ సిబ్బంది వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ నిషేధంకై గ్రామ సభలు తీర్మానాలు చేయాలి

చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: భారత జాతిపిత, శాంతి పితామహుడు మహాత్మా గాంధీ (బాపూజీ) గారి జయంతి పురస్కరించుకుని రేపు మండలంలోని అన్ని గ్రామాల్లో జరగనున్న గ్రామ సభల్లో ప్లాస్టిక్ ప్లేట్ల (పేపర్ ప్లేట్లు) వాడకాన్ని పూర్తిగా నిషేధించేలా తీర్మానాలు చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి సింగిల్ విండో ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం విలేకరులతో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగించడం వలన పర్యావరణ కాలుష్యంతో పాటు అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నందున ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి మండలంలోని అన్ని గ్రామాలు ఆదర్శంగా నిలవాలని అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

మల్యాల, ప్రభాతవార్త; జగిత్యాల జిల్లా కేంద్రం లో సెప్టెంబర్ 20న స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో మల్యాల మండలం తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన జి.యశ్విన్వీ,మేఘన, రాఘశ్రీ,లు అత్యంత ప్రతిభ కనబరిచి అక్టోబర్ 2నుండి 5వరకు సిరిసిల్ల వేములవాడలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.



స్వచ్ఛతాహి సేవ పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త: ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛతాహి సేవ, వన మహోత్సవం కార్యక్రమం పై విద్యార్థులు పూర్తిస్థాయి అవగాహన పెంచుకొని, ప్రజలను చైతన్యవంతం చేయాలని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కమిషనర్ కీర్తి నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, కొత్త సుమలత గంగారెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్, విండో డైరెక్టర్ కొట్టె చందు, మేనేజర్ మాలతి, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, జూనియర్ సహాయకులు ఎ. అంజయ్య, ఆర్ ఐ రవీం దర్, వార్డు అధికారులు కొమురయ్య, జ్యోతి, రంజిత్ కుమార్, మెప్మా టిఎంసి అనిత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివాని, ఆర్పీలు, నవోదయ సిబ్బంది పాల్గొన్నారు.

మల్యాలలో విస్తృతంగా వాహనాల తనిఖీలు

మల్యాల, ప్రభాతవార్త: మండలంలో గురువారం సాయంత్రం మల్యాల ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీలు చేసి వాహనదారులకు సంబంధించిన లైసెన్స్ ఇతర ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు, ప్రతి వాహనదారుడు తమ వెంట వాహనానికి సంబంధించిన పూర్తి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని ఈ సందర్భంగా ఎస్ఐ సందీప్ సూచించారు, కానిస్టేబుల్ జనార్ధన్, వేణు పాల్గొన్నారు,



ఎన్నో ఏళ్ల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి నియోజకవర్గంలోని తోగురు మామిడికుంట బ్రిడ్జి నిర్మాణం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది. దీంతో ఈ ప్రాంత ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, వర్షాకాలంలో మరింత అవస్థలు పడుతున్నారు. ప్రజల సమస్యలను స్వయంగా గుర్తించి, వారి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, 80.20లక్షల రూపాయలు వ్యయంతో తోగురుమామిడికుంట బ్రిడ్జిని మంజూరు చేయించేందుకు కృషి చేసిన చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం కి కాంగ్రెస్ నాయకులు వడ్లూరి అజయ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను నిరంతరం తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత-శ్రీనివాస్ కి కూడా అజయ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



రెడ్డి సంఘం నిర్మాణ పనులు పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

రామడుగు, ప్రభాతవార్త : మండలంలోని వెదిర గ్రామంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ వినాయక రెడ్డి సంక్షేమ సంఘం భవనం నిర్మాణ పనులను గురువారం జిల్లా ట్రైనీ కలెక్టర్ హరిప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘ భవనానికి కేంద్రమంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ మూడు లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేయడంతో పనులు పూర్తి చేశారు . దీనికి సంబంధించిన పనులను ఆయన మండల పంచాయతీరాజ్ ఏఈ సుమన్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ట్రైనీ కలెక్టర్ హరిప్రసాద్ ను శ్రీ వినాయక రెడ్డి సంఘం సభ్యులు శాలువా కప్పి మేమంటో అందజేసి సన్మానించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంచ సుదర్శన్ రెడ్డి, సంఘం ప్రధాన కార్యదర్శి కోతి శ్రీనివాస్ రెడ్డి ,సభ్యులు రాళ్ల బండి శ్రీనివాస్ రెడ్డి ,రాళ్ల బండి సంతోష్ రెడ్డి ,వంచ రాజిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దేవా భూమ్ రెడ్డి , మధు రెడ్డి, భరత్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,శ్రీనివాసరెడ్డిలతోపాటుగా పాల్గొన్నారు.

మండప నిర్మాణానికి విరాళం అందజేసిన తుడి లచ్చన్న

గంగాధర,ప్రభాతవార్త: గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామంలోని వారధి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గ దేవి శాశ్వత ఉత్సవ మండపం నిర్మాణానికి సామాజికవేత్త తుడి లచ్చన్న పదివేలపదహారు రూపాయలు విరాళాన్ని ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్, వంశీకృష్ణ,సంతోష్, విశాల్,ఆకాష్,రాజశేఖర్ పాల్గొన్నారు



ఆలయ భద్రతకు సీసీ కెమెరాలు ఏర్పాటు

సువీన్ యాదవ్‌కు ఘన సన్మానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

ఆలయాల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బోయినిపల్లి మండల కేంద్రంలోని బీరప్ప స్వామి ఆలయం వద్ద సొంత ఖర్చులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్‌ను కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆలయ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పట్ల సంఘం సభ్యులు, గ్రామస్తులు సువీన్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ భద్రతకు ముందడుగుబీరప్ప స్వామి ఆలయంలో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ఇటీవల సువీన్ యాదవ్ తన సొంత ఖర్చులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో జరిగే ప్రతి కార్యకలాపాన్ని పర్యవేక్షి ంచేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి.కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో సన్మానంసువీన్ యాదవ్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.సేవా కార్యక్రమాలకు అభినందనలుప్రజలతో పాటు ఆలయాల భద్రత, గ్రామ అభివృద్ధి కోసం



ముందుకు వచ్చి తన వంతు సహకారం అందిస్తున్న సువీన్ యాదవ్‌ను సంఘం సభ్యులు అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగించాలని ఆకాంక్షి ంచారు.ఆలయ పరిరక్షణకు సహకారంబీరప్ప స్వామి ఆలయ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఆలయ పరిరక్షణకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోకురుమ సంఘం అధ్యక్షులు గుంటి జలంధర్, ప్రధాన కార్యదర్శి గుంటి లక్ష్మ ణ్, ఉపాధ్యక్షులు కోరె కొమురయ్య, సంబ కొమురయ్య, కోశాధికారి గుంటి మహిపాల్, సంయుక్త కార్యదర్శి ఒల్లెం రమేష్, సహాయ కార్యదర్శి గుంటి అనిల్, కొండవేణి మల్లయ్య తో పాటు కురుమ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది

నమిలిగుండుపల్లిలో సోలార్ కంపెనీ ప్రతినిధుల పర్యటన

అభివృద్ధి పనుల పరిశీలన.. గ్రామాభివృద్ధికి సహకరిస్తామన్న ప్రతినిధులు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలంలోని నమిలిగుండుపల్లి గ్రామంలో రిన్యూ వరంగల్ సోలార్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, కేపీఎంజీ సార్ కార్పొరేట్ సామాజిక బాధ్యత ప్రతినిధుల బృందం పర్యటించింది. గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు, గతంలో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సౌరశక్తి వీధిదీపాల పనితీరును బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ .. సంస్థ ప్రతినిధులు గతంలో గ్రామానికి 20 సౌరశక్తి వీధిదీపాలను అందించారని తెలిపారు. వీటితో రాత్రివేళల్లో గ్రామస్థుల రాకపోకలకు ఎంతో సౌకర్యం కలిగిందని పేర్కొన్నారు. అలాగే గ్రామంలోని పాఠశాలలో బిగ్ టీవీ, శుద్ధి చేసిన తాగునీటి సదుపాయం, పాఠశాల కాంపౌండ్ వాల్, బెంచీల ఏర్పాటు, గ్రామంలో చెక్‌డ్యామ్ పనులు సంస్థ సహకారంతో చేపట్టినట్లు తెలిపారు.ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రతినిధుల బృందం గ్రామంలో పర్యటించి మౌలిక వసతులను పరిశీలించింది. గతంలో



ఏర్పాటు చేసిన సౌరశక్తి వీధిదీపాల పనితీరును పరిశీలించడంతో పాటు గ్రామంలోని ఇతర సమస్యలను సర్పంచ్, గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రతినిధుల బృందాన్ని సర్పంచ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధికి మరిన్ని సహాయ సహకారాలు అందించాలని సర్పంచ్ చేసిన విజ్ఞప్తిపై ప్రతినిధుల బృందం సానుకూలంగా స్పందించి, భవిష్యత్‌లోనూ గ్రామాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చింది.ఈ కార్యక్రమంలో రీన్యూ మల్లారం పరిపాలనాధికారి శ్రీనివాస్, కేపీఎంజీ సలహాదారు పార్వతి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, సామాజిక బాధ్యత బృందం సభ్యులు రాజేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తడగొండ లో పౌర హక్కుల దినోత్సవం



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం తడగొండ అంబేద్కర్ భవనంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. తహసీల్దార్ షరీఫ్ మొయినుద్దీన్ హాజరై రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్సై రమాకాంత్, ఎంఈఓ శ్రవణ్ కుమార్, సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వెంకటేష్, గుడి శ్రీనివాసరెడ్డి, హైమద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఎడ్యుకేటర్లకు దరఖాస్తుల ఆహ్వానం

అక్టోబర్ 3 నుంచి 10 వరకు దరఖాస్తుల స్వీకరణ..

నెలకు రూ.16,500 వేతనం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు స్పెషల్ గెస్ట్ ఎడ్యుకేటర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ హన్మాజీపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్. శ్రీకాంత్ రావు తెలిపారు.స్పెషల్ బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 3 నుంచి 10వ తేదీ వరకు పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ హన్మాజీపేట పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఎంపికైన వారికి నెలకు రూ.16,500 వేతనం అందజేయనున్నట్లు తెలిపారు.నియామకానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ హన్మాజీపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని కోరారు.

గెస్ట్ టీచర్ పోస్టుకు దరఖాస్తుకు ఆహ్వానం

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు విద్యా బోధన చేయడానికి గెస్ట్‌టీచర్ పోస్టుకు దరఖాస్తుకు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను గుర్తించి వారికి సహాయం, మార్గదర్శకత్వం, ప్రత్యేక సేవలు అందించేందుకు నవంబర్ 2026 నుండి మార్చి2027 వరకు విద్యా బోధన చేయడానికి అర్హులైన వారి నుండి గెస్ట్ టీచర్ పోస్టుకు దరఖాస్తుకు ఆహ్వానించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు రుద్రంగిజిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సంప్రదించాలన్నారు.

ముంపు గ్రామాలకు మొండిచేయిసీఎం గారూ ఇది ఏం న్యాయం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



సిరిసిల్లకు వచ్చి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలపై ఒక్క హామీ కూడా ఇవ్వలేదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నీలోజిపల్లి సర్పంచ్ అనుముల భాస్కర్ ఆగ్రహంరాజన్న సిరిసిల్ల: మిడ్‌మానేరు ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి మొండిచేయి చూపించారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, నీలోజిపల్లి సర్పంచ్ అనుముల భాస్కర్ తీవ్రంగా ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చినప్పటికీ, ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మిడ్‌మానేరు ముంపు గ్రామాల సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం

బోయిన్ పల్లి ప్రభాత వార్తబోయిన్ పల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో గురువారం రోజున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు బాబాను దర్శించుకుని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వేములవాడ వార్త

బండ మల్లేశం కుటుంబానికి బండి సంజయ్ పరామర్శ



వేములవాడ రూరల్ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలానికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ బండ మల్లేశం తల్లి, మాజీ ఎంపీటీసీ బండ హనుమవ్వ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బండ మల్లేశం కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా హనుమవ్వ చిత్రపటానికి నివాళులర్పించి, ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని సూచించారు. హనుమవ్వ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిని పల్లి మండలం మర్లపేట గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్(మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) గ్రామ శాఖ అధ్యక్షుడిగా పర్లపెల్లి లింగమూర్తి ఉపాధ్యక్షులుగా పర్లపెల్లి నాగరాజు ప్రధాన కార్యదర్శిగా పర్లపెల్లి సుమన్ కోశాధికారిగా రామంచ పరుశురాం రామంచ లక్ష్మ ణ్ పర్లపెల్లి తిరుపతి జనగాం మోహన్ తదితరులు ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తన నియమకానికి సహకరించిన జిల్లా నాయకులు కత్తెరపాక రవీందర్ కొంకటి రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం

బీజేపీ నాయకులు సారంపల్లి రాజు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



దేశంలో రాష్ట్రంలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి నాయకులు సారంపల్లి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతో ముందుకు అన్ని రంగా లలోవెళుతుందని తెలిపారు.దేశ అభివృద్ధి లక్ష్య ంగా బిజెపి పార్టీ ఎంతో గాను ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు.భారతదేశాన్ని ప్రపంచ పటంలో ముందు వరసలో నిలబెట్టే విధంగా బిజెపి నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన జి.ఎం. సుంకర

రామగిరి ప్రభాతవార్త

సెప్టెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలనురామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్వోటుజియం బండిసత్యనారాయణ గురువారం జీ.యం కార్యక్రమంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించారు.రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 2.30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.50 లక్షల టన్నులు అనగా 65 శాతం బొగ్గు ఉత్పత్తి, తో పాటు, కంపనీ షావల్స్ కు నిర్దేశించిన 08.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను, 7.42 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 93 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 13:00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి లక్ష్యానికి గాను 9.84 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 76 శాతం మట్టిని వెలికితీయడం జరిగిందన్నారు.అదేవిధంగా 3.67 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఆగస్టు నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 0.30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 0.60 లక్షల టన్నులు అనగా 201 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.90 లక్షల టన్నులు అనగా 45 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు.సెప్టెంబర్ మాసంలో అధిక వర్షాలు కురిసి నందున ఉత్పత్తిలో కొంత వెనుకపడ్డామని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి



సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.అనంతరం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు సెప్టెంబర్ నెలలో నిర్దేశించిన 15,300 టన్నుల లక్ష్యానికి గాను 14,224 టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.4వ ప్యానల్ తయారీ పనులు కొనసాగుతున్నాయని, త్వరలోనే పనులు పూర్తి చేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి ఉద్యోగులందరూ కృషి చేయాలన్నారు.అలాగే ఉద్యోగులు చాలా మంది గైర్హాజరు అవుతున్నారని, గైర్హాజరు కాకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ఐ ఇ డీజీఎం బి.టి.మురళీ కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివై పియం యండి.ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ శిక్షణతో ఆర్థిక స్వావలంబమహిళల స్వయం ఉపాధికి

మంత్రి శ్రీధర్ బాబు చేయూత

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త

మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్న లక్ష్యంతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేయూత అందిస్తున్నారని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. గురువారం కల్వచర్ల గ్రామంలోని గోకుల్ నగర్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒరై స్వరూప సదయ్య యాదవ్ ఆధ్వర్యంలో అలీఫ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. కుట్టుమిషన్ శిక్షణ మహిళలకు ఇంటి వద్దే ఉపాధి పొందే అవకాశం కల్పిస్తుందన్నారు. శిక్షణలో పొందిన నైపుణ్యంతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో రానున్న రోజుల్లో మహిళలకు మరిన్ని ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల



కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కస్ప మహేందర్, వార్డు సభ్యులు కొట్టే అరుణ వేణు, గోనె రాము, బండ సంపత్, కొట్టే నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లె రామ్మూర్తి, జిల్లా కార్యదర్శి రొడ్డ బావన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కండె పోఛం, సీనియర్ నాయకులు వేరవేని రాజమోళి, మేకల ఓదెలు, మహిళలు పాల్గొన్నారు.

మార్కెట్ నిర్మాణ పనుల కోసం పరిశీలన సోమవారం నుండి పనులు ప్రారంభం

మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:

మంథని మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్ నిర్మాణం పనులను సోమవారం నుండి ప్రారంభించడానికి మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ స్థలాన్ని పరిశీలించారు. గురువారం కాంట్రాక్టర్, అధికారులతో కలిసి ఆయన మార్కెట్ స్థలాన్ని పరిశీలించి నిర్మాణ పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని కూరగాయల మార్కెట్ ను సుందరంగా తీర్చిదిద్దడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. సోమవారం నుండి మార్కెట్ స్థలంలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. సాంకేతిక సమస్యతో ఇన్ని రోజులు నిర్మాణం పనులు జరగలేక పోయాయని ప్రస్తుతం ఎలాంటి అవాంతరాలు ఆటంకాలు లేవని పనులు ప్రారంభించి



సంవత్సరం లోగా నూతన మార్కెట్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా గదుల నిర్మాణం సెల్లార్ల నిర్మాణం గురించి అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ముస్కుల సహెందర్ రెడ్డి, కమిషనర్ మనోహర్, తో పాటు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మంథనిలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై అవగాహన సదస్సు

మంథని ప్రభాతవార్త

:మంథని సబ్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన సేవా సేతు క్యాంపులో టీజీఎన్పీడీసీఎల్ డిస్కం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోలార్ వెండర్స్ అయిన వారాహి ఎనర్జీస్ సంస్థ ప్రతినిధులు పాల్గొని ప్రజలకు పథకం వివరాలను వివరించారు. గృహాలపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు విధానం, దరఖాస్తు ప్రక్రియ, రుణ సౌకర్యం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల కలిగే దీర్ఘకాలిక



ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణలో దాని పాత్ర గురించి ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్తును ప్రోత్సహించి విద్యుత్ పొదుపులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారాహి ఎనర్జీస్ సేల్స్ మేనేజర్లు బడికెల సతీష్, కొండ వెంకటేష్, అట్టెం రవి, బిరుదు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



మంథని ఆటో అసోసియేషన్ అధ్యక్షుడిగా గడిపెల్లి శీను

మంథనిరూరల్ ప్రభాతవార్త:



మంథని ఆటో అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో గడిపెల్లి శీను ఘన విజయం సాధించారు. అధ్యక్ష పదవికి గురువారం జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థి ఎం.డి. ఏజాజ్ పై 51 ఓట్ల మెజార్టీతో ఆయన గెలుపొందారు. ఫలితాలు వెలువడిన వెంటనే ఆటో కార్మికులు, అసోసియేషన్ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు. పూలమాలలు వేసి శీనును ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం గడిపెల్లి శీను మాట్లాడుతూ.. తనను నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, అసోసియేషన్ సభ్యుల సంక్షేమం, ఐక్యత కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం మంథని పట్టణంలోని పురవీధుల గుండా ఆటో కార్మికులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. శీను ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

బిట్టుపల్లి అభివృద్ధికి సహకరించాలి



మంథని రూరల్ ప్రభాతవార్త:

బిట్టుపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన పలు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బిట్టుపల్లి గ్రామ సర్పంచ్, పోగుల లావణ్య మహేందర్,కాంగ్రెస్ నాయకులు గురువారం అర్జీ 3జీఎం మధున్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలను జీఎం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను నాయకులు జీఎంకు వివరించారు. గ్రామాభివృద్ధిలో సింగరేణి యాజమాన్యం తరఫున సహకారం అందించాలని, ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.గ్రామ ప్రజల సమస్యలను సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు జీఎం మధుసుదన్ రావుకు వివరించగా, ఆయన సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు. సాధ్యమైన మేరకు అవసరమైన సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిట్టుపల్లి సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ కాంగ్రెస్ నాయకులు పోగుల సాగర్, చిలివేరి మల్లయ్య, తోట మల్లయ్య వేముల సతీష్, తెలుసురి రమేష్, ఎరుకల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారంకు చెందిన 70 సంవత్సరాల వయస్సు గల వృద్ధురాలు అదృశ్యం కాగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ ఎన్.రవికుమార్ తెలిపారు. సెప్టెంబర్ 30న ఉదయం ఉదయం 9:30 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి ఆ వృద్ధురాలు ఇంటికి తిరిగి రాలేదని, కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని తెలిపారు. కాగా, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వృద్ధురాలికి సుమారు 70 సంవత్సరాల వయస్సు ఉంటుందని, ఎత్తు సుమారు 5 అడుగుల 3 అంగుళాలుందని, ఇంటి నుంచి వెళ్లినప్పుడు నీలం రంగు చీర ధరించి ఉన్నారని పేర్కొన్నారు. ఎవరికైనా కనిపించినా, ఆమె ఆచూకీ తెలిసినా వెంటనే ముత్తారం పోలీస్ స్టేషన్‌కు లేదా 8712656531, 8790912083 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శుల సంఘం కార్యవర్గం ఎన్నిక

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని వంచాయతీ కార్యదర్శులందరూ సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా రాఘవపట్నం పంచాయతీ కార్యదర్శి బొమ్మెల నరేష్, ప్రధాన కార్యదర్శిగా చిల్వకోడూరు పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి విక్రమ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలిగా ప్రవంతి, కోశాధికారిగా విజయ్, మీడియా కోఆర్డినేటర్‌గా జీవన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకటేష్, జాయింట్ సెక్రటరీగా సి హెచ్ తిరుపతి ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా తిరుపతి , వేణు, మణికంఠ, శిరీషలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులకు పూల బొకేలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బొమ్మెల నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్న మండలంలోని పంచాయతీ



కార్యదర్శులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త

:పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని గొల్లపల్లి అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ జానకి అన్నారు. గొల్లపల్లి సెక్టార్ పరిధిలోని తిరుమలాపూర్1 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కాశ అంజలి-గంగాధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సూపర్‌వైజర్ జానకి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు రక్తహీనత (అనిమియా)కు గురయ్యే అవకాశం ఉన్నందున పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పండ్లు, మొలకెత్తిన గింజలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని, సమతుల్య ఆహారం తీసుకోవాలని



సూచించారు. ఇంటి వద్ద న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసుకుని పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, కూరగాయలను పెంచుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు టీహెచ్‌ఆర్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లాల్బీ, హరిత, రజిత, ఆశా కార్యకర్తలు వసంత, ఉమా, మంగ, గర్భిణులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం

ఎంపీడీఓ సుమంత్

బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం మండలం కేంద్రంలో గురువారం రోజున స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన ఏక్ దిన్ - ఏక్ గంట - ఏక్ సాత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద రోడ్డును శుభ్రం చేశారు. ఎంపీడీవో సుమంత్ మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రత, తడి-పొడి చెత్తను వేరు వేరు గా సేకరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన గ్రామంగా ఉంచాలని అన్నారు. గ్రామంలో నీ బహిరంగ



ప్రదేశాల్లో చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క రాజవ్వ, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, ఎంపీడీవో సుమంత్, ఎంపీఓ బింగి సురేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి అక్బర్, యువకుల తదితరులు పాల్గొన్నారు.

రత్నాపూర్ లో ఘనంగా గార్మి షరీఫ్ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గురువారం గార్మి షరీఫ్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం, హిందు సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించారు. వేడుకలకు స్థానిక ప్రజలు, వివిధ వర్గాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వచ్చిన భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. గార్మి షరీఫ్ వేడుకలు మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలిచాయని నిర్వాహకులు పీఠాధిపతి సిద్ద శంకర్, ముజావర్, ఎండి.రహీం, ఎండి.ఫజల్, ధర్మల సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమపిపీరావు, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళికప్రశాంత్, స్థానిక నాయకులు



కొండు అంజన్న, పబ్బ మొగిలి, సందవేన కుమార్, భక్తులు కండె కిష్టయ్య, కెక్కర్ల రాములు, మన్నాల వెంకటేష్, ఉడుత అనీల్, బెజ్జాల రాజేందర్, ధర్మల రాజయ్య, కెక్కర్ల నగేష్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకై రూ.1.25లక్షల ఎల్ ఓ సి అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని అడవీశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల గట్టయ్య అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు అయ్యే ఖర్చుల కోసం మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా సి ఎం ఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో మంత్రి శ్రీధర్‌బాబు ప్రభుత్వం నుంచి సి ఎం ఆర్ ఎఫ్ కింద రూ.1.25లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆసుపత్రి సహాయకుడు ఈ ఎల్ ఓ సి గట్టయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా గట్టయ్య, ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



ధర్మపురి వార్త



ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కిరణ్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో శ్రీ బాలాజీ ట్రాలీ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని గురువారం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా తాండ్ర కిరణ్, గౌరవాధ్యక్షుడిగా నేరెళ్ల మహేష్, ఉపాధ్యక్షుడిగా చెవులమద్ది రాజేష్, కోశాధికారిగా సామల వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు యూనియన్ సభ్యులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం అధ్యక్షుడు తాండ్ర కిరణ్ మాట్లాడుతూ, యూనియన్ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, యూనియన్ సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

పెగడపల్లి ఎస్సైగా కుమారస్వామి బాధ్యతల స్వీకరణ

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్సైగా కుమారస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల డీసీఆర్‌బీలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కుమారస్వామి బదిలీలో భాగంగా పెగడపల్లికి వచ్చారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన కిరణ్‌కుమార్ జగిత్యాల టౌన్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై కుమారస్వామి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలు, అసాంఘిక చర్యలకు తావులేకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

పీఆర్సీ ప్రకటించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ప్రకటించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తపస్ జిల్లా బాధ్యులు బండి మహేష్, కాశెట్టి రమేష్ డిమాండ్ చేశారు. గురువారం ధర్మపురి మండలంలోని నేరెళ్ల, తుమ్మెనాల, తిమ్మాపూర్, రాయపట్నం తదితర గ్రామాల్లో తపస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ డీఏలను పూర్తిగా చెల్లించాలని, 317 జీవో బాధితులకు జీవో 190 ద్వారా న్యాయం చేయాలని కోరారు. అలాగే జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఐదుగురు ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ బాధ్యులు బోరపురెడ్డి శ్రీనివాసరావు, మారంపెల్లి రాజేష్, కనపర్తి సంతోష్, కాశెట్టి శ్రీనివాస్, శీలం రాజేష్, చల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంకా చెలామణిలోనే

పాత ఆహార భద్రత కార్డులు..!

స్మార్ట్ రేషన్ కార్డులు చేతికి అందేదెప్పుడు?

మల్యాల, ప్రభాతవార్త: ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాగితపు ఫుడ్ సెక్యూరిటీ కార్డు స్థానంలో ఏటీఎం కార్డు సైజు లో లబ్ధిదారుని ఫోటో, రేషన్ షాప్ నెంబరు, క్యూఆర్ కోడ్ వివరాలతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డును ప్రవేశపెట్టి కార్డుల పంపిణీ కార్యక్రమం ఆగస్టు నెలలోనే ప్రారంభించ్చిది, పూర్తిగా డిజిటల్ రూపంలో తయారైన స్మార్ట్ రేషన్ కార్డులు జిల్లా నుండి మండల కేంద్రాలకు కూడా సరఫరా చేసింది, మల్యాల మండలంలో 19 గ్రామాలలో 27 రేషన్ షాపులు ఉండగా, మండల వ్యాప్తంగా అంత్యోదయ, అంత్యోదయ అన్నపూర్ణ, ఆహార భద్రత రేషన్ కార్డులు కలిపి మొత్తం 17,394 ఉన్నాయి, ఈ మేరకు స్మార్ట్ రేషన్ కార్డులు కూడా ప్రభుత్వం జారీ చేసింది, మండలానికి చేరుకున్న స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమం గత నెల రోజుల క్రితమే చేపట్టేందుకు గ్రామాల వారిగా సంబంధిత జిపిఓలకు కార్డులను కూడా అందజేశారు, ఆయా గ్రామాలలో రేషన్ షాప్ పరిధిలోని కార్డుదారులకు వీటిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు కూడా చేశారు, ఈ మేరకు స్మార్ట్ కార్డులను గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద పంపిణీ చేస్తున్నట్లు కూడా అధికారులు ప్రకటన కూడా చేశారు, అయితే సడన్ గా కార్డుల పంపిణీ నిలిపివేశారు, నెల రోజులు గడిచినా ఇంతవరకు దాని ఊసే లేదని ప్రజలు అంటున్నారు, జగిత్యాల జిల్లా లో పలు మండలాలలో స్మార్ట్ కార్డుల పంపిణీ జరుగుతున్నప్పటికీ మల్యాల మండలంలో మాత్రం ఇంతవరకు కార్డు పంపిణీ చేపట్టకపోవడం, కార్డుల పంపిణీ ఎందుకు ఆగినట్లు? దీని వెనకాల ఆంతర్యం ఏమిటని? పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, కొత్తగా మంజూరైన కార్డుదారులు కూడా స్మార్ట్ కార్డులు కొరకు ఎదురుచూస్తున్నారు, ఇదిలా ఉండగా సర్ కార్యక్రమం, 22ఏ భూముల సర్వే ఇలా ఏదో ఒక కార్యక్రమంలో నిమగ్నమవుతున్న రెవెన్యూ అధికారులు స్మార్ట్ కార్డులను కార్డుదారులకు పంపిణీ చేయక పోవడం ఇలా ఎంతకాలం జాప్యం చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికైనా మండలంలో రేషన్ కార్డులను పంపిణీ చేపట్టాలని వారు కోరుతున్నారు,





పోలీస్ స్టేషన్లలో సీనియర్

సిటిజన్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

డీసీపీ రామ్‌రెడ్డి పెద్దపల్లి కలెక్టరేట్‌లో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పోలీస్ స్టేషన్లకు వచ్చే వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా పోలీసు అధికారులను ఆదేశిస్తామని డీసీపీ రామ్‌రెడ్డి స్పష్టం చేశారు. పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలకు ఆయన సీనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోయిర్కర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ రామ్‌రెడ్డి మాట్లాడుతూ, స్టేషన్‌కు వచ్చే సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఒకవేళ ఎక్కడైనా ఇబ్బంది ఎదురైతే 112 నంబర్‌కు లేదా నేరుగా తనకు కాల్ చేసి చెప్పవచ్చని భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చే వృద్ధుల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. పెద్దపల్లి జిల్లాలో సీనియర్ సిటిజన్స్ చట్టం ద్వారా పిల్లల పేరిట ఉన్న భూ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, కలెక్టర్ ప్రత్యేక చొరవతో బాధితులైన తల్లిదండ్రుల పేరున తిరిగి నమోదు చేసిన రెండు కేసులు ఇక్కడే జరిగాయని గుర్తుచేశారు. ఇది వృద్ధుల సంక్షేమం కోసం జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషికి నిదర్శనమని చెప్పారు. ఈ కార్యక్ర మంలో వయోవృద్ధులను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో సెర్ప్ డైరెక్టర్ కృష్ణమూర్తి, డీఆర్‌డీఏ కాళిందిని, డీఎంహెచ్‌ఓ డాక్టర్ వై. పవిత్ర, కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, రిటైర్డ్ జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, రిటైర్డ్ బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సేవా సేతు అభియాన్ సదస్సులను విద్యుత్

వినియోగదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సేవా సేతు అభియాన్ సదస్సులను విద్యుత్ వినియోగదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. పెద్దపల్లి పట్టణం జండా చౌరస్తాలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పీఎం సూర్య ఘర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మూడు రోజుల పాటు కొనసాగే ఈ శిబిరంలో ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై సోలార్ పలకల ఏర్పాటు కోసం స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. సోలార్ విద్యుత్ వాడకం ద్వారా చేకూరే లాభాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. సోలార్ వెండర్లు అందరూ ఒకే వేదికపై అందుబాటులో ఉండటం ద్వారా వినియోగదారులకు తక్షణ సేవలు లభిస్తున్నాయని తెలిపారు. ఈ సదావకాశాన్ని ప్రతి విద్యుత్ వినియోగ ాదారుడు వినియోగించుకునేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు, ఉద్యోగులు ఎక్కువగా నివసిం చే కాలనీలలో ఇంటింటికీ తిరిగి పీఎం సూర్య ఘర్ పథకం విశిష్టతను, సోలార్ విద్యుత్ ప్రాధాన్యతను వివరించాలని సూచించారు.

ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా

ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డివీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐఆర్2026 ప్రక్రియను భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హాజరైన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీఈఓ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను పత్రాలు సమర్పించడం కోసం కార్యాలయాలకు పిలిపించరాదని, బూత్ లెవల్ అధికారులే నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేసి అవసరమైన పత్రాలను అక్కడే సేకరించాలని వెల్లడించారు. సాధారణంగా విచారణల కోసం ఓటర్లను కార్యాలయాలకు రప్పించవద్దని, ఒకవేళ అత్యవసరమైతే ఆన్‌లైన్ పద్ధతిలోనే విచారణ చేపట్టాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల సంగతి ఎలా ఉన్నా తెలంగాణలో మాత్రం కొత్త ఓటర్ల నమోదు కోసం ఇచ్చే ఫారం6 దరఖాస్తుతో పాటు డిక్లరేషన్ ఖచ్చితంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫారం6, ఫారం7 దరఖాస్తుల పెండింగ్ మరియు పరిష్కార వివరాలను ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శించాలని, అలాగే పెండింగ్ నోటీసుల పర్యవేక్షణ ఎప్పుడూ ఉండేలా చూడాలన్నారు. అంతేకాకుండా ఫారం6, పెండింగ్ నోటీసులు, ఫారం7, ఫారం8 పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, తదితర అధికారులు పాల్గొన్నారు.

మాట ఇవ్వడమే కాదు...

నిలబెట్టుకోవడం తెలుసు

80.20 లక్షల బ్రిడ్జి కై నిధులు మంజూరు చేయించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి,ప్రభాతవార్త: మాట ఇవ్వడమే కాదు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తప్ప మాటను జవదాటవేసే మనస్తత్వం లేని నిస్వార్థమైన నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. మున్సిపల్ ఎన్నికలకు ముందు తొగురుమామిడి కుంటకు వెళ్లే ప్రధాన రహదారిలో ఎస్సారెస్పీ డి 86 ప్రధాన కాలువపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో రెండో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసిన కొట్టే సునీత అశోక్ ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజలతో కలిసి శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని పరిశీలించి తప్పకుండా బ్రిడ్జిని మంజూరి చేయించి, విధులను కూడా మంజూరి చేయించడమే కాక నిర్మాణం పనులు పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణం కై ప్రతిపాదనలు పంపించారు. పెద్ద ఎత్తున రైస్ మిల్లులు ఉండడంతో భారీ లోడుతో కూడిన వాహనాలు ఆ బ్రిడ్జిపై నుండి వెళ్లేందుకు ఏకైక మార్గం కావడంతో ఎప్పుడు కూలుతుందో నన్న భయంతో అటువైపుగా వెళ్లే వాహనదారులు భయాందోళనలకు గురయ్యారు. ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యే డబుల్ రోడ్డు బ్రిడ్జి నిర్మాణం కై 80.20 లక్షల నిధులను మంజూరి చేయించారు. హామీలు ఇవ్వడమే అంతటితో మరవడమే నేడు చేసే ప్రజా ప్రతినిధుల తీరుకు భిన్నంగా అతి ప్రధాన సమస్యను పల్లె ప్రజల పక్షాన తీర్చిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు రెండవ వార్డ్ కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

అంజన్నను దర్శించుకున్న జగిత్యాల కలెక్టర్

మల్యాల, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి ,సత్యప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి, శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలతొ పాటు శ్రీ స్వామి వారి ఆశీస్సులను అందించగా, ఆలయ ఈవో అంజనా రెడ్డి శాలువాతో సత్కరించారు, కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు చిరంజీవి, సూపర్డెంట్ సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్, మల్యాల తహసిల్దారు శ్రీనివాస్, గిర్దవార్ తిరుపతి పాల్గొన్నారు



పెద్దాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థుల విశేష ప్రతిభ

జూలపల్లి,ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పీఎంశ్రీ పాఠశాలలకు నిర్వహించిన మాక్ పార్లమెంట్ ప్రత్యేక పోటీల్లో జూలపల్లి మండలం పెద్దాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.జిల్లాలోని మొత్తం 11 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ పోటీల్లో పెద్దాపూర్ మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు సిరివల్లి, పదో తరగతి విద్యార్థిని ఎన్. ఆర్జిత, తొమ్మిదో తరగతి విద్యార్థి రామ్ చరణ్ జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు.మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో పార్లమెంటరీ విధానాలు, ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, సమకాలీన అంశాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా సభా నిర్వహణ, చర్చా పద్ధతులు, సమస్యలను ప్రస్తావించే విధానం వంటి అంశాల్లో నైపుణ్యాన్ని పెంపొందించే అవకాశం కలిగింది.జిల్లాస్థాయి పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్న విద్యార్థులను పెద్దాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వి. సరితతో పాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో పాల్గొని పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు.విద్యార్థుల విజయంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.



మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి - ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించాలి

చైల్డ్ హెల్ప్‌లైన్-1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ బాలుర గురుకుల కళాశాలలో మత్తు పదార్థాల దుర్వినియోగం, మత్తు రహిత భారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్-1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించి, విద్యార్థులు వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతి విద్యార్థి అవగాహన కలిగి, తనతో పాటు తోటి విద్యార్థులను కూడా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం, విక్రయం లేదా ప్రలోభాలకు



సంబంధించిన సమాచారం తెలిసినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్-1098కు సమాచారం అందించాలని సూచించారు. మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో హబ్ జెండర్ స్పెసిలిస్ట్ కవిత, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పోరండ్ల సొసైటీ సభ్యుల మృతికి ఆర్థిక సహాయం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం లోని పోరండ్ల సొసైటీ పరిధిలోని 8వ డివిజన్ కు చెందిన సంఘం సభ్యులు జాప మల్లారెడ్డి మరియు కంది నరసింహా రెడ్డి గార్లు ఇటీవలే మృతి చెందడంతో, వారి యొక్క కుటుంబాలకు సొసైటీ తరఫున 5000 ఆర్థిక సహాయాన్ని.. మృతుని కుటుం?బ సభ్యులకు సొసైటీ చైర్మన్ గోపు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, సొసైటీ సభ్యుల కుటుంబాలకు కష్టసమయంలో అండగా నిలవడం సొసైటీ బాధ్యత అని తెలిపారు.మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీవో శ్రీనివాస్, అంజి రెడ్డి, ఐతం వెంకన్న, సొసైటీ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

తుప్పు పట్టిన కూల్‌డ్రింక్స్ స్వాధీనం.. నకిలీ అధికారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఆహార భద్రతా శాఖ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ జిల్లాలోని ఒక రెస్టారెంట్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో నిర్వహించిన తనిఖీల్లో తీవ్ర అక్రమాలు వెలుగుచూశాయి. 200 మి.లీ. కూల్‌డ్రింక్ గాజు సీసాల మూతల వద్ద తుప్పు పట్టినట్లు గుర్తించిన ఆహార భద్రతా శాఖ (ఫుడ్ సేఫ్టీ) అధికారులు, సరఫరా కేంద్రంపై దాడి చేసి సుమారు 60 కేసుల స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం2006 ప్రకారం సంబంధిత కూల్‌డ్రింక్ తయారీ సంస్థకు నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.నకిలీ ఫుడ్ సేఫ్టీ అధికారుల మోసాలపై హెచ్చరిక:మరొకవైపు, ఫుడ్ సేఫ్టీ అధికారులమని చెప్తూ వ్యాపారులు, ప్రభుత్వ హాస్టల్ వార్డెన్లను బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ ముఠాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఇటీవల తిమ్మాపూర్‌లోని ఒక ప్రభుత్వ వసతి గృహ వార్డెన్‌కు 7842521329 నంబరు నుండి కాల్ చేసి డబ్బులు డిమాండ్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే బేకరీలు, రెస్టారెంట్లలో అనధికారికంగా ఫొటోలు తీసి బ్లాక్‌మెయిల్ చేసే వారిని ప్రోత్సహించవద్దని స్పష్టం చేశారు.ఏదైనా అనుమానాస్పద కాల్స్ లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి (7032087727), ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ వి. అంకిత్ రెడ్డి (9404893871) లను సంప్రదించాలని కోరారు.



పర్యావరణం ద్వారానే ప్రజాహితం

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ కత్తి.శ్రీనివాస్

స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు

నాటిన బ్యాంకు సిబ్బంది

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారానేప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలుగుతారని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ కత్తి శ్రీనివాస్ అన్నారు.మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగాబ్యాంకు మేనేజర్లు,సిబ్బందితో కలిసి గురువారం స్థానిక సప్తగిరి కాలనీ లోయర్ మానేరు డ్యాం వద్ద మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానాటికి పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాల్సిన అవసరం ఉందన్నారు.పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా గుర్తించాలని ఆయన కోరారు.గాలి, నీరు, నేల మరియు జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం మానవాళి మనుగడకు అత్యంత ముఖ్యమని అన్నారు.మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు.గ్రామీణ అభివృద్ధిలో టిజీబి పాత్ర...గ్రామీణ అభివృద్ధిలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముఖ్య భూమిక పోషిస్తున్నదనిరీజనల్ మేనేజర్



శ్రీనివాస్ తెలిపారు.గ్రామీణ ప్రజలు ముఖ్యంగా రైతులకు గ్రామీణ బ్యాంక్ సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కరీంనగర్ రీజియన్ పరిధిలో 59 శాఖల ద్వారా బ్యాంక్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు.డిపాజిట్ల సేకరణ,రుణాల మంజూరులో తమ బ్యాంక్ పారదర్శకంగా పనిచేస్తుందని చెప్పారు.బ్యాంక్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీనియర్ మేనేజర్(ఆపరేషన్స్) కందుల సుబ్బారావు, సీనియర్ మేనేజర్ బిజినెస్ కే వంశీకృష్ణ,నోడల్ ఆఫీసర్ జి మోనిక, చీఫ్ మేనేజర్ జలంధర్ రెడ్డి, రమణారెడ్డి, మేనేజర్లు కొండపలకల వేణుమాధవ్,ఎం ప్రవీణ్ రెడ్డి వివిధ బ్యాంక్ శాఖల మేనేజర్లు, రీజినల్ మేనేజర్ కార్యాలయ

కోతలు లేకుండా విద్యుత్ అందించాలి బిజెపి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలంలోని రైతులకు ఎలాంటి విద్యుత్ కోతలు లేకుండా నిరంతర కరెంటు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ (ఎన్పీడీసీఎల్) ఏఈ రమేష్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... ప్రస్తుతం వరి పంట కీలక దశలో ఉందని, ఈ సమయంలో అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. సరైన సమయంలో పంటలకు నీరు అందకపోతే, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.చేతికొచ్చే దశలో ఉన్న పంటలను కాపాడుకోవడానికి నిరంతర విద్యుత్ సరఫరా ఎంతో అవసరమని నాయకులు స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి రైతుల సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు. అనంతరం ఏఈ కార్యాలయం వద్ద ‘‘విద్యుత్ కోతలు ఆపాలి రైతుల పంటలు కాపాడాలి’’, ‘‘కోతలు లేని విద్యుత్ రైతులకు కావాలి’’ అంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల



శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిప్పబత్తిని రాజు, సీనియర్ నాయకులు నరాల రాజశేఖర్, దామెర అనురాగ్, పట్టణ ఉపాధ్యక్షులు ఇల్లందుల ప్రణీత్, ఓబీసి మోర్చా పట్టణ అధ్యక్షులు కొలిపాక వెంకటేష్, కార్యదర్శి కొడిమ్యాల పవన్ కుమార్, పట్టణ కోశాధికారి క్యాష వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్ దాసరి వీరయ్య, మలుగూరి నగేష్, తుర్పాటి సురేష్, తుర్పాటి సమ్మయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలకు ఆహ్వానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ““ఉమ్మడి కరీంనగర్ జిల్లా““ పరిధిలోని పాఠశాల విద్యార్థుల కోసం జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆర్ట్, ఫిజికల్, వర్క్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ (గితిశిజూనిగితి) జిల్లా అధ్యక్షుడు తాడూరి లక్ష్మీ ్మనారాయణ తెలిపారు.6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు సద్దుల బతుకమ్మ విశిష్టత (నాడు నేడు) అంశంపై తి4 సైజు పేపర్‌పై చిత్రాన్ని గీయాలి. చిత్రం వెనుక భాగంలో లేదా కింది భాగంలో విద్యార్థి పేరు, తరగతి, చిరునామా, సెల్ నంబర్‌తో పాటు ఫొటోను జతచేసి రూ.20 ప్రవేశ రుసుముతో పోస్టు, కొరియర్ లేదా నేరుగా అసోసియేషన్ కార్యాలయానికి అందజేయాలని సూచించారు.పోటీలో ఉత్తమ చిత్రాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు కన్సొ లేషన్, బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. అలాగే పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేస్తారు.గీసిన చిత్రాలను అక్టోబర్ 13 తేదీ లోపు తెలంగాణ ఆర్ట్, ఫిజికల్, వర్క్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ కార్యాలయం, ఇంటి నంబర్ 27146, బస్టాండ్ పక్కన, కళాశాల భారతి ఎదురుగల్లీ, కరీంనగర్ చిరునామాకు పంపాలని నిర్వాహకులు కోరారు. పూర్తి వివరాలకు 98493 02904 / 7989074093 నంబర్‌ను సంప్రదించవచ్చు

నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య:

వేధింపులే కారణమని తండ్రి ఫిర్యాదు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:కరీంనగర్‌లో ఓ నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. పోలీస్ ల సమాచారం ప్రకారం... జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం, జాదురావుపేట గ్రామానికి చెందిన పోతెం రజిత (20) కరీంనగర్ తీగలగుట్టపల్లిలోని ఎస్ ఆర్ ఎం నర్సింగ్ కళాశాలలో జీ ఎన్ ఎం రెండవ సంవత్సరం చదువుతోంది. ఆమె డాక్టర్స్ స్ట్రీట్‌లోని శ్రీలక్షి ్మ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటూ, నగరంలోని సిటీ హాస్పిటల్‌లో ప్రైవేట్ స్టాఫ్ నర్సుగా సేవలందిస్తోంది.ఈ క్రమంలో, సన్‌రైజ్ హాస్పిటల్‌లో పనిచేసే గీత అనే మహిళ... తన స్నేహితుడు గణపతితో మాట్లాడొద్దని, లేనిపక్షంలో తల్లిదండ్రులకు చెబుతానని బెదిరిస్తూ రజితను తీవ్ర మానసిక వేధింపులకు గురిచేసినట్లు తెలుస్తోంది. ఈ వేధింపులు తాళలేక మనస్తాపానికి గురైన రజిత, గురువారం తెల్లవారుజామున హాస్టల్ బాత్రూమ్‌లో ప్రమాదకర ఇంజెక్షన్ వేసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది.అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను గమనించిన రూమ్‌మేట్స్ వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతురాలి తండ్రి పోతెం రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

కమలాపూర్‌లో ప్రపంచ వృద్ధుల దినోత్సవ అవగాహన కార్యక్రమం

కమలాపూర్: ప్రభాత వార్త.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కానిపర్తి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డాక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వృద్ధులకు అందించే సంరక్షణ సేవలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో అందుబాటులో ఉన్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే టెలీమానస్, ఆలనా / పాలియేటివ్ కేర్ సేవలు, రక్తపోటు, మధుమేహం, మానసిక ఆరోగ్య సమస్యలపై ఆరోగ్య సిబ్బంది వివరించారు. వృద్ధులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించాలని, ప్రతిరోజూ వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వ్యాయామం చేయాలని సూచించారు. ఆరోగ్య సమస్యలను నిరక్ష ్యం చేయకుండా వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడిగుటి చేరాలు, ఉప సర్పంచ్

సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..

భారత ఎన్నికల కమిషన్ పనితీరులో చట్ట ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కేంద్ర చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి.జగిత్యాల జిల్లాలోని సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాజా గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వామపక్ష నేతలు బాలకృష్ణ, భూమేశ్వర్, విజయ్, ధర్మయ్యలు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఏకపక్ష నిర్ణయాలు, ఓటర్ల నమోదు ప్రక్రియలో ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.దేశవ్యాప్తంగా తొలగించిన 13 కోట్ల ఓటర్లను పునరుద్ధరించాలని, సర్ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, డేటా భద్రత విషయంలో వస్తున్న వార్తలు ఎన్నికల ప్రక్రియ పారదర్శకత, విశ్వసనీయతపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయన్నారు.ఎన్నికల కమిషన్ అనేది స్వేచ్ఛగా, నిష్పాక్షి కంగా ఎన్నికలను నిర్వహించే రాజ్యాంగబద్ధ సంస్థ అని,



దీని విశ్వసనీయతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. సీఈసీ రాజీనామా చేయకపోతే మహాభియోగం మోపాలని, తొలగించిన ఓటర్ల పేర్లను సరైన ప్రక్రియ ద్వారా తిరిగి చేర్చాలని, సుప్రీంకోర్టు ఆదేశాలకు కట్టుబడి పనిచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, కార్యవర్గ సభ్యులు ఎండి ముఖ్రం, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు చింత భూమేశ్వర్, ప్రజా సంఘాల నాయకులు గుడిసెల విజయ్, గుండాలపు ధర్మయ్య తదితరులు

వన్యప్రాణి సంరక్షణ అందరి బాధ్యత

డీఎఫ్ ఓ రవి ప్రసాద్.వన్యప్రాణి వారోత్సవాలు ప్రారంభం.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వన్యప్రాణులు ప్రకృతిలో ఒక ముఖ్యమైన భాగం అని వాటి సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని అన్నారు జగిత్యాల డి ఎఫ్ బి రవి ప్రసాద్.గురువారం జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "వన్యప్రాణి సప్తాహ" వారోత్సవాలను డీఎఫ్ఓ రవి పసాద్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని అక్టోబరు ఒకటో తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా వన్యప్రాణి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు దాన్లో భాగంగా గ్రామ గ్రామాన ప్రజలను అవగాహన పెంపొందించేందుకు వన్యప్రాణి సంరక్షణ చేపట్టేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వన్య ప్రాణులను చంపడం నేరమని, ఎవరైనా వన్యప్రాణి వధకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారం రోజులపాటు జరిగే వారోత్సవాలలో జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజలను వన్యప్రాణి సంరక్షణ పై అవగాహన కల్పించే కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని ప్రజల సహకారంతో వన్యప్రాణి సంరక్షణను చేపడతామన్నారు. పంట పొలాల వద్దకు వచ్చే వన్యప్రాణులకు ఎటువంటి హాని తలపెట్టకుండా వాటికి కావలసిన త్రాగునీటి సౌకర్యం కల్పించడం ప్రజల యొక్క నైతిక బాధ్యత అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక అటవీ ప్రాంతాలలో ఇప్పటికే జంతువులకు తాగునీరు అందించేందుకు సాసర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో కొద్దిమంది వేటగాళ్లు తమ దృష్టికి వచ్చినట్లు వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

మొదటి వెయ్యి రోజుల్లోనే పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది

పోషణమాసం కార్యక్రమంలో సూపర్ వైజర్ కవితరాణి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

కిశోర బాలిక దశ నుండే పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యవంతమైన తల్లిగా, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ సూపర్ వైజర్ కవితరాణి అన్నారు.జగిత్యాల మున్సిపాలిటీ 2వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ అరుణ సమక్షంలో, వార్డు కౌన్సిలర్ దయాల చంద్రకళ శంకర్ అధ్యక్షతన పోషణ మాసం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కవితరాణి మాట్లాడుతూ...గర్భం దాల్చినప్పటి నుండి రెండేళ్ల వరకు గల మొదటి వెయ్యి రోజులు పిల్లల ఎదుగుదలకు అత్యంత కీలకమని, ఈ సమయంలో తల్లి తీసుకునే పౌష్టికాహారంపైనే బిడ్డ ఆరోగ్యం, మేధస్సు ఆధారపడి ఉంటుందని వివరించారు. ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే భోజనాన్ని గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలని, పౌష్టికాహారం గురించి ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అవగాహన



కల్పించారు.3 నుండి 6 ఏళ్ల పిల్లలను ప్రతిరోజు కేంద్రానికి పంపించాలని, పిల్లల బరువు, ఎత్తు కొలతలకు సహకరించాలని తల్లులకు సూచించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, పోషణ మాసం ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాదేశి శిరీష, ఆశాలు మంజుల,లావణ్య, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రైనేజీ ఏర్పాట్లపై మున్సిపల్ చైర్మన్ పరిశీలన

రాయికల్ ప్రభాతవార్త:

రాయికల్ పట్టణంలోని ప్రజలకు డ్రైనేజీ సౌకర్యం మెరుగుపరిచే దిశగా చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ కటకం రవీందర్ అన్నారు. గురువారం రాయికల్ పట్టణంలోని 10,8 వార్డుల్లో మురికి కాలువ ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాన్ని, అంతర్గత విద్యుత్ పోల్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిశీలించి, డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన స్థలం, నీటి ప్రవాహ మార్గం, స్థానిక పరిస్థితులపై సిబ్బందితో చర్చించారు. వర్షాకాలంలో మురుగు నీరు నిలిచిపోకుండా శాశ్వత పరిష్కారం చూపేలా డ్రైనేజీ పనులు చేపట్టాలని సూచించారు.స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్న చైర్మన్ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ మనోహర్,కౌన్సిలర్లు పల్లికొండ గంగాధర్, రాకేష్ నాయక్,మచ్చ గంగ లక్షి మ్మ, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, ఎలిగేటి అనిల్, మచ్చ శేఖర్,బత్తిని నాగరాజు, మున్సిపల్ సిబ్బంది ఫయాజ్ ,వినయ్, విద్యుత్తు సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రాథమిక దశలోనే భాషా పరిణతి పొందాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే భాషా పరిణతి పొందాలని,జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమం ద్వారా విద్యార్థుల సామర్థ్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. గురువారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అకడమిక్ ప్యానెల్ టీం సభ్యులతో నెలవారీ సామర్థ్యాల సాధన పరీక్షల ఫలితాలపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు భాషా, గణిత అంశాల్లో నిర్దేశిత సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు సమర్థవంతంగా బోధించాలని అన్నారు. ముఖ్యంగా రెండో, మూడో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి అభ్యసన స్థాయిని మెరుగుపరచాలని సూచించారు. మిడ్‌లైన్ పరీక్షల నాటికి జిల్లాలో 80 శాతం ప్రగతి సాధించేలా అన్ని పాఠశాలల్లో కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.నెలవారీ సామర్థ్యాల సాధన పరీక్షల్లో తక్కువ ప్రగతి నమోదైన మండలాలు, స్కూల్ కాంప్లెక్స్‌లపై సమీక్ష నిర్వహిస్తూ వెనుకబాటుకు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తక్కువ ప్రగతి సాధించిన మండలాలు, పాఠశాలలు తదువరి నెలలో స్పష్టమైన పురోగతి సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పాఠశాలలను సందర్శించి బోధనా ప్రక్రియను పర్యవేక్షి ంచాలని సూచించారు.అన్ని మండలాలకు



నిర్దేశించిన లక్ష్యాల మేరకు పురోగతి సాధించేలా మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించాలని కలెక్టర్ ఆదేశించారు. క్లస్టర్ పరిధిలోని పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలిస్తూ అవసరమైన మార్గదర్శకాలు అందించి, పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు.పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే ఉపాధ్యాయులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల సెలవులను నిబంధనల ప్రకారం ఆమోదించని ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. సెలవులో ఉన్న ప్రధానోపాధ్యాయుల స్థానంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ పాఠశాల ప్రగతిని నిరంతరం సమీక్షి ంచాలని సూచించారు.

జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు:

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

సహచ సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు సన్మానం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.

.సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు, ఆవిర్భావ దినోత్సవ కరపత్రాలను మన జాతీయ చైర్మన్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపకులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు,జగిత్యాల జిల్లా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా బాడీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ బి. రాజగౌడ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా సన్మానించారు. అనంతరం వారి చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జగిత్యాల జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. వై. ప్రసాద్ సన్మానించి, జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసే ఆర్టిఐ సంబంధిత కమిటీలలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి చెందిన కొంతమంది సభ్యులకు అవకాశం కల్పించాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కిషన్ను కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల సభ్యులు చిప్ప నిరంజన్, గట్ల ప్రకాష్, చింత సూర్యనారాయణ ప్రసాద్, బద్రి సృజన్, పులి అనిల్ వాసాల నరేందర్, కస్తూరి వెంకటరమణ, తుమ్మ సురేష్, పల్లికొండ సంతోష్ కుమార్, అడ్లగట్ల సత్యనారాయణ, గెట్టి రమేష్, కంది చంద్రశేఖర్ రావు, అబ్బూరి రాజనర్సయ్య, బుర్ర నాగరాజ్, కోటగిరి రాజేశ్వర్, జుగ్గే వినయ్, సయ్యద్ జాంగీర్, బాలే అజయ్, అడ్లగట్ల సురేష్, కైలాస సాయికృష్ణ, గట్ల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దు

..జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎస్ఐఆర్2026 ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తాజాగా జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.గురువారం ఎస్ఐఆర్2026, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు అందుకోవడానికి లేదా అవసరమైన పత్రాలు సమర్పించడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు.

ఎలాంటి అనుమతులు లేకుండా పెట్రోల్ బంకు నిర్వహించడం సరికాదని

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 105 లో ఉన్న చారిత్రక తహశీల్దార్ కార్యాలయ భవనాన్ని తొలగించి,ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు ఇంధన సంస్థకు అప్పగించడాన్ని తీవ్రంగా తప్పుబడుతూ, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని మాజీ మంత్రి,బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులకు గురువారం లేఖ రాశారు.నిజాం పాలన కాలంలో,అంటే 1905వ సంవత్సరంలో నిర్మించబడిన ఈ భవనం దాదాపు నూట ఇరవై ఏళ్ల సుదీర్ఘ చరిత్రను కలిగి ఉండి,పట్టణంలో రెవెన్యూ కార్యాలయాలకు కేంద్రంగా విలసిల్లింది.పురావస్తు శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా,నిషేధిత జాబితాలో ఉన్న ఈ స్థలంలోని పురాతన భవనాన్ని తొలగించడం నిబంధనలకు విరుద్ధమని ఆయన ఆక్షేపించారు.ఏ విధమైన బహిరంగ వేలం ప్రక్రియ నిర్వహించకుండా, జాతీయ రహదారి పక్కనే ఉన్న ఆరువందల ఇరవై ఒక్క చదరపు గజాల విలువైన స్థలాన్ని లీజు ఒప్పందం ద్వారా అప్పగించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.భూ కేటాయింపుల ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం లీజు రుసుమును ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా నిర్ణయించాల్సి ఉందని,స్థానిక సబ్‌రిజిస్ట్రార్ బహిరంగ మార్కెట్ విలువల ప్రకారం నెలకు ఐదు లక్షల రూపాయిలకు పైగా రాబడి రావాల్సి ఉండగా,నెలకు కేవలం డెబ్భై రెండు వేల రూపాయిల చొప్పున ఇరవై ఏళ్ల కాలానికి అప్పగించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీ గండి పడిందని విమర్శించారు.కోర్టుల సముదాయం,రక్షక భట నిలయం,పురపాలక సంఘ కార్యాలయం,ప్రభుత్వ వైద్యశాలలు ఉన్న అత్యంత ప్రాముఖ్యమైన ప్రాంతంలో ఈ కేటాయింపు జరగడం సరికాదని తెలిపారు.ఒకవేళ ఇంధన విక్రయ కేంద్రం ఏర్పాటు చేయడమే లక్ష్యమైతే,ఇక్కడికి అతి సమీపంలో ఉన్న పాత బస్సు నిలయ కూడలి వద్ద రక్షక భట శాఖ పరిధిలోని స్థలంలో ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని,దానివల్ల ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగానికి తావుండదని సూచించారు. ఈ భూ కేటాయింపు వ్యవహారంపై వెంటనే స్పందించి,ప్రభుత్వ ఆస్తి అన్యాక్రాంతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ వినతిపత్రం ప్రతులను భూ పరిపాలన ప్రధాన కమిషనర్, రెవెన్యూ శాఖ,పురపాలక శాఖల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కూడా ఫిర్యాదు రూపంలో పంపినట్లు ఆయన వెల్లడించారు.

దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉంది.

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల విమెన్స్ డిగ్రీ కళాశాల (అటానమస్) ఫ్రెషర్స్ డే (ఏ యు ఆర్ ఎ 2026) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి ,వారిని ఉద్దేశించి ప్రసంగించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమలయ్య,రోటరీక్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,టివి సూర్యం ,రాజు ,ప్రిన్సిపాల్ రామకృష్ణ ,జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గంగారెడ్డి,సారంగాపూర్ సర్పంచులు ఫోరం సొల్లు సురేందర్,జగిత్యాల రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,రవీందర్ రావు,నాయకులు హరి కిషన్ రావు,సర్పంచ్ లు శేఖర్,రాజు,ఉపాధ్యాయులుమల్లికార్జున్,సునీత,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

హృదయపూర్వక ధన్యవాదాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ('చలో సిరిసిల్ల') సిరిసిల్ల సభకు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేసిన జగిత్యాల నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.మీ అందరి సహకారం, అభిమానం, అండదండలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని కోరుతున్నానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు

దామన్న ఆశయాలతోనే మా బాట

.కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న మహానేత దామోదర్ రెడ్డి.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి.

సూర్యాపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త:

మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కార్యాలయంలో గురువారం దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డితో తనకు 40 సంవత్సరాలకు పైగా అనుబంధం ఉందని తెలిపారు

జగిత్యాలలో మాంసం విక్రయాలపై నిషేధం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న జగిత్యాల పట్టణ పరిధిలో జంతు వధ మాంస విక్రయాలపై సంపూర్ణ నిషేధం విధిస్తున్నట్లు జగిత్యాల పురపాలక సంఘం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.పురపాలక కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని అన్ని జంతు వధశాలలు,చికెన్,మటన్ సెంటర్లు మాంసం దుకాణాలను మూసివేయాలని స్పష్టం చేశారు.అలాగే పట్టణంలోని హోటళ్ళు, రెస్టారెంట్లలో కూడా ఎలాంటి మాంసాహార విక్రయాలు జరపకూడదని నిబంధనలు విధించారు.ఈ ఆదేశాలను ఉల్లంఘించి అక్రమంగా మాంసం విక్రయించినా లేదా జంతు వధకు పాల్పడినా తెలంగాణ పురపాలక సంఘ చట్టం 2019 ప్రకారం 1,000 నుండి 5,000 రూపాయల వరకు జరిమానాతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ నిర్ణయానికి పట్టణంలోని మాంస వ్యాపారులు,హోటల్ నిర్వాహకులు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని పురపాలక అధికారులు విజ్ఞప్తి చేశారు.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలి

బీబీనగర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:

సహచర సభ్యులైన ఎన్నికల కమిషనర్ల అభిప్రాయాలను గౌరవించకుండా, అభ్యంతరాలను ఖాతరు చేయకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.గురువారం బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ సర్ పేరుతో చేస్తున్న ఓటర్ల సవరణ అధికారంలో ఉన్న బిజెపికి అనుకూలంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పనిచేస్తున్నారని అన్నారు. దేశంలోని ముస్లింలు, క్రైస్తవులు, ఆదివాసీలు, పేదలను సర్ పేరుతో ఓటర్ల తొలగింపు కార్యక్రమం చేస్తున్నారని అన్నారు. బీహార్, బెంగాల్, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల సందర్భంగా నిరూపణ జరిగిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కూడా లక్షలాది ఓటర్లను తొలగిస్తున్న వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జ్ఞానేష్ కుమార్ ను అడ్డం పెట్టుకొని బిజెపి రానున్న కాలంలో దేశాన్ని హిందూ దేశంగా మార్చాలని కుట్ర చేస్తుందన్నారు. తక్షణమే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని అందుకు అన్ని రాజకీయ పార్టీలు తీవ్రమైన ఆందోళనలకు సిద్ధం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బండారు శ్రీరాములు, నాయకులు దండెబోయిన శ్రీశైలం, ఆడపెల్లి జంగయ్య, తోకల రఘుపతి, పర్వత మల్లేష్, మోతే గణేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన బాల్యం.

. నల్లగొండలో పోషణ మాసం కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ఐసీడీఎస్ మల్యాల ప్రాజెక్టు ఆధ్వర్యంలో కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూడూర్ సూపర్‌వైజర్ సుధారాణి పాల్గొని తల్లులకు పోషకాహారం, శిశు సంరక్షణ, ప్రీస్కూల్ విద్యపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఎదుగుదలలో పోషకాహారం కీలకమని, తల్లులు పిల్లలకు సమతుల ఆహారం అందించడంతో పాటు పరిశుభ్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. శిశు సంరక్షణలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన తల్లులు, అంగన్‌వాడీ సిబ్బందితో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగేంద్ర, సంగశీలతో పాటు తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

కొడిమ్యాల, ప్రభాతవార్త:

టీపీఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కొడిమ్యాల మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఎన్నికల కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా టి. రవి, ప్రధాన కార్యదర్శిగా చిర్ర తిరుపతి, కోశాధికారిగా జి. ఉపేంద్ర ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల మండల ఎంపీడీవో స్వరూప, ఎంపీవో భగవాన్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.

ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని షెడ్యూల్డు కులాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచే ఉద్దేశంతో తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, ఏ.ఎఫ్.సి.ఇండియా లిమిటెడ్ సంస్థ ద్వారా ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్,జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం చైర్మన్ బి.సత్యప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో మొత్తం 350 మంది ఎస్సీ యువతకు శిక్షణ అందించనున్నారు.ఇందులో భాగంగా ఖివ్యవసాయోద్యమ,వ్యాపార అభివృద్ధి కార్యక్రమం కోర్సులో 210 మందికి 8 రోజుల పాటు ప్రాథమిక పరిజ్ఞానం ఉన్న వారికి శిక్షణ ఇస్తారు.అలాగే ఖిదేశీయ సమాచార సాంకేతిక రంగానికి చెందిన సహాయక కేంద్ర ప్రతినిధి కోర్సులో పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ ,ఆపై చదివిన 140 మంది అభ్యర్థులకు 94 రోజుల పాటు జగిత్యాలలోని ఏ.ఎఫ్.సి. శిక్షణ కేంద్రంలో ఉచిత శిక్షణ అందించనున్నారు.అర్హత ఆసక్తి ఉన్న ఎస్సీ యువతీ యువకులు తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ ఖిభవితఖి అంతర్జాల వేదిక ద్వారా తమ పేర్లను వెంటనే నమోదు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘం అధికారులు తెలిపారు.

రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం ముందు బీజేపీ ధర్నా

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 1ప్రభాతవార్త

24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించి, అనంతరం భారీ ర్యాలీగా విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయం, సబ్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు.